ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -350 పేజీలు - 08 వెల - 04/- బుధవారం 19 నవంబర్ 2025



## హిడ్మా ఎన్‌కౌంటర్

మావోయిస్టు అగ్రనేత

ఆయన భార్యతో సహా ఆరుగురు మావోయిస్టులు హతం

అతనిపై రూ. ఆరు కోట్ల రివార్డు.

ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో ఘటన

అమరావతి **నవంబర్ 18 ఆంధ్ర ప్రగతి :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మంగళవారం భద్రతా బలగాలు-మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మోస్ట్‌వాంటెడ్ మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు మద్వి హిడ్మా మృతి చెందాడు. ఆయన భార్యతో కలిపి ఆరుగు రు హతమయ్యారు. మృతి చెందిన హిడ్మా సెంట్రల్ కమిటీ సభ్యుడు కాగా, ఆయన భార్య మడకం రాజే అలియాస్ రాజక్క డివిజన్ కమిటీ మెంబర్‌గా కొనసా గుతున్నారు. మృతి చెందినవారిలో చెల్లూరి నారాయణ అలియాస్ సురేశ్, టెక్ శంకర్, మల్లా, దేవే ఉన్నారు. నెలరోజులుగా భారీ కూంబింగ్ భద్రతా బలగాలు ఆపరేషన్ హిడ్మా పేరిట ప్రత్యేక





ఆపరేషన్ చేపట్టాయి. హిడ్మా కోసం గత నెలరోజులుగా భారీ కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలోనే మంగళవారం ఉదయం 6 గంటల నుంచి ఆ ప్రాంతం లో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతున్నట్టు ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తెలిపారు. మిగతా 2లో...

## విజయవాడలో మావోయిస్టుల కలకలం...

ఒకే భవనంలో 27 మంది నక్సల్స్ అరెస్ట్

విజయవాడ శివార్లలో మావోయిస్టుల స్థావరం గుర్తింపు

కేంద్ర, రాష్ట్ర బలగాల జాయింట్ ఆపరేషన్‌లో 27 మంది అరెస్ట్

వారిలో 12 మంది మహిళలు, నలుగురు కీలక నేతలు



## నేడు పుట్టపర్తిలో

### పర్యటించనున్న సీఎం , ప్రధాని మోదీ

పుట్టపర్తిలో ప్రధాని మోదీతో కలిసి సత్యసాయి శత జయంతి వేడుకలకు హాజరు

కడప జిల్లా నుంచి 'అన్నదాత సుఖీభవ' రెండో విడత నిధుల విడుదల

46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.3,135 కోట్లు జమ

రైతులతో ముఖాముఖి, స్థానిక కేడర్‌తో సమావేశం కానున్న ముఖ్యమంత్రి



**శ్రీ సత్యసాయి నవంబర్ 18 ఆంధ్ర ప్రగతి :**
ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునేడు(నవంబరు 19) శ్రీ సత్యసాయి, కడప జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన రెండు కీలక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పుట్టపర్తిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కలిసి శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొననుండగా, కడప జిల్లాలో 'అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్' రెండో విడత నిధులను విడుదల చేయనున్నారు. మిగతా 2లో...

## కామన్‌వెల్త్ లర్నింగ్‌తో ఓపెన్ వర్సిటీ ఒప్పందం

### సిఎం రేవంత్ సమక్షంలో కుదిరిన అవగాహన

హైదరాబాద్, **నవంబర్ 18 ఆంధ్ర ప్రగతి :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ఎడ్యుకేషన్ అకాడమీ ఏర్పాటుకు కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ తో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ అవగాహన ఒప్పందంతో ప్రముఖ డిజిటల్ విశ్వవిద్యాలయంగా ఓపెన్ వర్సిటీ అభివృద్ధి చెందనున్నది. బోధన, అభ్యాసం, పరిశోధనలను మెరుగుపరచడానికి అత్యాధునిక డిజిటల్ హబ్‌గా పనిచేస్తుంది. టెక్నాలజీ ద్వారా నాణ్యమైన విద్యను అందించనున్నది. మిగతా 2లో...



## జల్ సంచయ్ జన్ భాగీదారీ అవార్డులు

అగ్రస్థానంలో నిలిచిన తెలంగాణ రాష్ట్రం

కేంద్ర జలశక్తి శాఖ ప్రకటన




2లో.


## నిందితులు, సాక్షులకు భద్రత కల్పించాలి

టీటీడీ పరకామణి కేసు...

కీలక ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు

ఏపీ సీఐడీ డీజీకి స్పష్టమైన ఆదేశాల జారీ

సీవీఎస్వో సతీశ్ కుమార్ అనుమానాస్పద మృతి నేపథ్యంలో కీలక పరిణామం



తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరకామణి చోరీ కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి విచారణకు హాజరైన టీటీడీ మాజీ సీవీఎస్వో సతీశ్ కుమార్ అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన విషయాన్ని పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం... కేసులోని నిందితులు, సాక్షుల భద్రతపై ఆందోళన వ్యక్తం చేసింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న రవికుమార్‌తో పాటు ఇతర సాక్షులందరికీ పూర్తిస్థాయి భద్రత కల్పించాలని ఏపీ సీఐడీ డీజీని హైకోర్టు ఆదేశించింది. కేసు విచారణ ముగిసేంత వరకు వారికి ఎలాంటి హాని కలగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేసింది. విచారణ సమయంలో అనవసర ఇబ్బందులు తలెత్తకుండా, సాక్షుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది. పరకామణి చోరీ కేసు విచారణ జరుగుతున్న సమయంలోనే కొన్ని రోజుల క్రితం సతీశ్ కుమార్ మరణించడం తీవ్ర కలకలం రేపింది. మొదట అనుమానాస్పద మృతిగా నమోదైన ఈ కేసును, ఆ తర్వాత హత్య కేసుగా మార్చిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో సాక్షుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ హైకోర్టు ఈ ఆదేశాలు ఇచ్చింది. కేసు తదుపరి విచారణను డిసెంబర్ 2వ తేదీకి వాయిదా వేసింది.

## ధాన్యం కొనుగోళ్లలో సరికొత్త రికార్డు..

24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి రూ.560 కోట్లు జమ: మంత్రి నాదెండ్ల

రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు

ఇప్పటివరకు 2.36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి రూ.560 కోట్లు జమ

వాట్సాప్ ద్వారా ధాన్యం విక్రయించే సరికొత్త సౌకర్యం




2లో.

## సర్,ఓట్ చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరు

ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో డిసెబర్‌లో ర్యాలీ

మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన కాంగ్రెస్ భేటీలో నిర్ణయం



న్యూఢిల్లీ, **నవంబర్ 18 ఆంధ్ర ప్రగతి** :ఎస్ఐఆర్,ఓట్ చోరీకి వ్యతిరేకంగా ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో డిసెంబర్ ప్రథమార్థంలో ర్యాలీ నిర్వహించాలని కూడా కాంగ్రెస్ నిర్ణయించింది. ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతున్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల ముసాయిదా జాబితాలో ఎలాంటి అవకతవకలు మిగతా 2లో...

## ఉద్యోగాలకే మా ప్రాధాన్యం..

రేడియేషన్ భయాలు లేవు: నారా లోకేశ్

ఏపీని ప్రపంచ స్థాయి ఏఐ హబ్‌గా మారుస్తామని వ్యాఖ్య

గూగుల్ డేటా సెంటర్ విలువ ప్రజలకు తెలుసన్న మంత్రి



అమరావతి **నవంబర్ 18 ఆంధ్ర ప్రగతి :**
ఆంధ్రప్రదేశ్‌లోని తర్లువాడలో ఏర్పాటు చేయనున్న గూగుల్ డేటా హబ్ వల్ల రాష్ట్రంలో నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈ ప్రాజెక్టుకు స్థానిక ప్రజల నుంచి వస్తున్న మద్దతును ప్రస్తావిస్తూ ఆయన ట్విట్టర్ వేదికగా స్పందించారు. తర్లువాడలో ఏర్పాటు కానున్న డేటా సెంటర్‌పై ఓ ప్రముఖ ఆంగ్ల పత్రిక ప్రచురించిన కథనాన్ని లోకేష్ తన ట్విట్టర్ ఖాతాలో పంచుకున్నారు మిగతా 2లో...

## పదిరోజుల పాటు వైకుంఠం ఏకాదశి దర్శనాలు

డిసెంబర్ 30 నుంచి జనవరి 8వరకు అవకాశం

మొదటి మూడు రోజులు 300, శ్రీవాణి దర్శనాలు రద్దు

పరకామణి కేసులో కుట్రదారులను ఛేదించాలని తీర్మానం

టిటిడి బోర్డు సమావేశ వివరాలు వెల్లడించిన ఛైర్మన్



తిరుమల, **నవంబర్ 18 ఆంధ్ర ప్రగతి** :శ్రీవారి భక్తులకు శుభవార్త చెబుతూ తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది.. తిరుమల శ్రీవారి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈసారి పది రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించనున్నట్లు టీటీడీ ప్రకటించింది. డిసెంబర్ 30వ తేదీ నుండి వచ్చే సంవత్సరం జనవరి 8వ తేదీ వరకు భక్తులకుమిగతా 2లో...

# హిడ్మా ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై సమాచారం నేపథ్యంలో కూంబింగ్ నిర్వహించినట్టు చెప్పారు. ప్రస్తుతం మావోయిస్టుల్లో ఉన్న మిగిలిన కీలక నేతల కోసం కూడా గాలిస్తున్నట్టు భద్రతా బలగాలు తెలిపాయి. ఘటనాస్థలి వద్ద అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్, డీఐజీ గోపీనాథ్ జెట్టి ఉన్నారు.

**హిడ్మా అలియాస్ సంతోష్ ఎవరు?**

ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలోని పూర్వాటి గ్రామంలో జన్మించిన హిడ్మా 17 ఏండ్ల వయసులోనే మావోయిస్టు ఉద్యమం వైపు ఆకర్షితుడై పార్టీలో చేరాడు. మురియా తెగకు చెందిన ఆయనకు ఆంగ్లం, హిందీ, గోండు, తెలుగు, కోయ, బెంగాలీ భాషల్లో ప్రావీణ్యం ఉంది. దండ కారణ్యంలో పార్టీ శ్రేణుల్ని ముందుండి నడిపించడంలో ఆరితేరాడు. భారీ దాడులకు వ్యూహ కర్తగా గుర్తింపు పొందాడు. బస్తర్ ప్రాంతంలో దళంలో కీలక సభ్యుడిగా మారాడు. చిన్నవయసులోనే మావో యిస్టు కేంద్ర కమిటీ సభ్యుడయ్యాడు. గెరిల్లా దాడుల వ్యూహకర్తగా పేరు సంపాదించుకున్నాడు. పీపుల్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కమాండర్‌గా, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగానూ పనిచేశాడు.

**రూ.6 కోట్ల రివార్డు**

దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగా చేసిన హిడ్మా రెండు దశాబ్దాల్లో జరిగిన మావోయిస్టు కీలకదాడులకు సూత్రధారిగా గుర్తింపు పొందాడు. దంతేవాడ, సుక్మా పరిధిలో 30కి పైగా భారీ దాడులకు ఈయనే నేతృత్వం వహించారు. వీటిని దృష్టిలో ఉంచుకుని పలు రాష్ట్ర ప్రభుత్వాలు హిడ్మా పై రూ.6 కోట్ల వరకు రివార్డు ప్రకటించాయి.



**ఛత్తీస్‌గఢ్‌లోనూ ఎదురుకాల్పులు**

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలోనూ ఎదురుకాల్పులు జరిగాయి. మంగళ వారం ఉదయం ఎర్రబోరు ప్రాంతంలో మావోయిస్టులు %-% భద్రతా బలగాల మధ్య జరిగిన కాల్పుల్లో ఓ మావోయిస్టు మృతి చెందాడు. ఆ ప్రాంతంలో ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్టు జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు.

## విజయవాడలో మావోయిస్టుల కలకలం...

### ఒకే భవనంలో 27 మంది నక్సల్స్ అరెస్ట్

విజయవాడ నగర శివార్లలో మావోయిస్టుల కదలికలు తీవ్ర కలకలం రేపాయి. అత్యంత పకడ్బందీగా అందిన సమాచారంతో కేంద్ర, రాష్ట్ర బలగాలు సంయుక్తంగా చేపట్టిన భారీ ఆపరేషన్‌లో 27 మంది మావోయిస్టులు పట్టుబడ్డారు. కానూరు కొత్త ఆటోనగర్ ప్రాంతంలోని ఓ భవనాన్ని షెల్టర్‌గా మార్చుకుని కార్యకలాపాలు సాగిస్తున్న వీరిని అదుపులోకి తీసుకున్నారు. ఈ జాయింట్ ఆపరేషన్‌లో కేంద్ర బలగాలతో పాటు ఆక్టోపస్, గ్రేహౌండ్స్ దళాలు పాల్గొన్నాయి.

పోలీసు వర్గాల కథనం ప్రకారం, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఈ మావోయిస్టుల బృందం సుమారు పది రోజుల క్రితం విజయవాడకు చేరుకుంది. తాము కూలీ పనుల కోసం వచ్చామని స్థానికులను నమ్మించి, ఆటోనగర్‌లోని ఓ భవనాన్ని అద్దెకు తీసుకున్నారు. అయితే, వీరి కదలికలపై అనుమానం రావడంతో నిఘా వర్గాలు సమాచారం సేకరించాయి. దీని ఆధారంగా బలగాలు మంగళవారం తెల్లవారుజామున ఆ ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని మెరుపుదాడి చేశాయి. ఈ ఆపరేషన్‌లో 12 మంది మహిళలు, నలుగురు కీలక స్థాయి నేతలతో పాటు 11 మంది మిలీషియా సభ్యులు, సానుభూతిపరులను అరెస్ట్ చేసినట్లు అధికారులు ధృవీకరించారు.

విచారణలో మావోయిస్టులు నగర శివార్లలో నాలుగు చోట్ల ఆయుధాలు, పేలుడు పదార్థాలతో కూడిన డంప్‌లను ఏర్పాటు చేసినట్లు కీలక సమాచారం లభించింది. దీంతో అప్రమత్తమైన బలగాలు ఆటోనగర్ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాయి. డంప్‌లను గుర్తించి స్వాధీనం చేసుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి. మరోవైపు, మావోయిస్టులకు ఆశ్రయం కల్పించిన భవన యజమాని గత నెలన్నరగా విదేశాల్లో ఉన్నట్లు తేలింది. దీంతో భవన వాచ్‌మేన్‌ను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు.

గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాలకే పరిమితమైన మావోయిస్టులు.. వ్యూహం మార్చి విజయవాడ వంటి కీలక నగరంలో స్థావరం ఏర్పాటు చేసుకోవడం భద్రతా వర్గాలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. నగరంలో ఉంటూ తమ కార్యకలాపాలను విస్తరించే ప్రణాళికలో భాగంగానే ఇక్కడికి వచ్చి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనతో విజయవాడతో పాటు పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. అరెస్ట్ అయిన వారిని మరింత లోతుగా విచారించి, వారి నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

# నేడు పుట్టపర్తిలో

(మొదటి పేజీ తరువాయి)

సీఎం చంద్రబాబు ఇవాళ సాయంత్రమే హైదరాబాద్ నుంచి నేరుగా పుట్టపర్తికి చేరుకుని రాత్రికి అక్కడే బస చేస్తారు. రేపు ఉదయం 9:25 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి రానున్న ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన స్వాగతం పలుకుతారు. అనంతరం ఉదయం 10 గంటలకు ప్రధానితో కలిసి సాయి కుల్వంత్ హాల్‌లోని భగవాన్ శ్రీ సత్యసాయి మహా సమాధిని దర్శించుకుంటారు. ఆ తర్వాత శ్రీ సత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో జరిగే శత జయంతి ఉత్సవాల్లో ఇరువురు నేతలు పాల్గొంటారు.ప్రధాని మోదీకి వీడ్కోలు పలికిన అనంతరం, మధ్యాహ్నం 1:15 గంటలకు ముఖ్యమంత్రి కడప జిల్లా పర్యటనకు బయలుదేరుతారు. కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రికి చేరుకుని అక్కడ 'అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్' పథకం రెండో విడత నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి బటన్ నొక్కి రైతుల ఖాతాల్లోకి నిధులను జమ చేసి, అనంతరం ప్రసంగిస్తారు.ఈ రెండో విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి రూ. 7,000 చొప్పున మొత్తం రూ. 3,135 కోట్లను ప్రభుత్వం జమ చేయనుంది. ఇప్పటికే ఈ ఏడాది ఆగస్టు 2వ తేదీన తొలి విడతగా అర్హులైన రైతులకు రూ. 7,000 చొప్పున ప్రభుత్వం అందించింది. తాజా విడతతో కలిపి ఈ పథకం ద్వారా రెండు విడతల్లో రైతులకు మొత్తం రూ. 6,309.44 కోట్ల ఆర్థిక ప్రయోజనం చేకూరుతోంది.పెండ్లిమర్రిలో నిధుల విడుదల కార్యక్రమానికి ముందు సీఎం స్థానిక గ్రోమోర్ ఎరువుల కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకుంటారు. ప్రభుత్వ కార్యక్రమం ముగిసిన తర్వాత స్థానిక పార్టీ కేడర్‌తో సమావేశమై, రాత్రికి అమరావతికి తిరిగి రానున్నారు.

# జల్ సంచయ్ జన్ భాగీదారీ అవార్డులు

## అగ్రస్థానంలో నిలిచిన తెలంగాణ రాష్ట్రం

## కేంద్ర జలశక్తి శాఖ ప్రకటన

న్యూఢిల్లీ, **నవంబర్ 18 ఆంధ్ర ప్రగతి :** జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది. కేంద్ర జలశక్తి శాఖ ప్రకటించిన ఆరో జాతీయ జల అవార్డులు– 2024లో జాతీయ స్థాయిలో తెలంగాణ తొలి ర్యాంకును సాధించింది. కేంద్ర ప్రభుత్వం– 2024లో ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద.. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 5,20,362 పనులని పూర్తిచేసింది. జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన రాష్ట్రాలకు భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం పురస్కారాలు ప్రదానం చేశారు. జల్ సంచయ్ జన్ భాగీదారీని ఉత్తమంగా అమలు చేసిన రాష్ట్రాలు, జిల్లాలు, స్థానిక సంస్థలకు కేందప్రభుత్వం 100 అవార్డులను ప్రకటించింది. ఇందులో మూడు రాష్ట్రాలు, 67 జిల్లాలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లు, ఒక పట్టణ స్థానిక సంస్థ, రెండు భాగస్వామ్య మంత్రిత్వ శాఖలు/విభాగాలు, రెండు పరిశ్రమలు, మూడు ఎన్‌జీఓలు, ఇద్దరు దాతలు, 14 మంది నోడల్ అధికారులు ఉన్నారు. క్షేత్రస్థాయిలో జల సంరక్షణలో ప్రజలు, సంఘాలు, కార్పొరేట్ సంస్థలను భాగస్వాములను చేసే లక్ష్యంతో ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద.. రాష్ట్రాలను ఐదు జోన్లుగా విభజించారు. ప్రతి ఒక్కరూ కనీసం 10 వేల కృత్రిమ రీఛార్జి, స్టోరేజ్ నిర్మాణాలు చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశిరచారు. ఇందులో రూఫ్‌టాప్ వాన నీటి సంరక్షణ, చెరువులు, కుంటలు, బావుల పునరుద్ధరణ కార్యక్రమాలను చేర్చారు. మంచి పనితీరు కనబరిచిన రాష్ట్రాలు, జిల్లాలు, మున్సిపల్ కార్పొరేషన్లను మూడు కేటగిరీలుగా విభజించి అవార్డులు ప్రకటించారు. మొదటి కేటగిరీలో ఎంపికైన వాటికి రూ.2 కోట్లు, రెండో కేటగిరీలో కోటి రూపాయలు, మూడో కేటగిరీలో రూ.25 లక్షల నగదు బహుమతి ప్రకటించారు. జిల్లాల విభాగంలో కేటగిరీ–1 కింద దక్షిణ జోన్ నుంచి మూడు జిల్లాలను ఎంపిక చేయగా.. ఆ మూడింటినీ తెలంగాణ రాష్ట్రం కైవసం చేసుకుంది. ఒక్కో జిల్లాకు రూ.2 కోట్ల చొప్పున మొత్తం రూ.6 కోట్ల నగదు బహుమతి అందజేసింది. ఆదిలాబాద్, నల్గొండ, మంచిర్యాల జిల్లాలు ఈ నగదు బహుమతిని సాధించాయి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఏరియాలో జల సంరక్షణ చర్యలు చేపట్టినందుకు.. హైదరాబాద్ మెట్రో కార్పొరేషన్ నీటి సరఫరా, మురుగునీటి బోర్డు మున్సిపల్ కార్పొరేషన్ల విభాగంలో రెండో ర్యాంకు సాధించింది. రూ.2 కోట్ల నగదు బహుమతిని సొంతం చేసుకొంది. ఈ విభాగంలో కేటగిరీ–2లో వరంగల్, నిర్మల్, జనగామ, జిల్లాలు దక్షిణ జోన్‌లో తొలి మూడు స్థానాల్లో నిలిచి రూ.కోటి చొప్పున బహుమతి గెలుచుకున్నాయి.

కేటగిరీ–3లో భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్ 1, 3 ర్యాంకుల్లో నిలిచి.. రూ.25 లక్షల చొప్పున నగదు బహుమతి సొంతం చేసుకున్నాయి. ఆదిలాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కుమురం భీం ఆసిఫాబాద్, మెదక్, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి జిల్లాలకు నోడల్ అధికారిగా వ్యవహరించిన కేంద్ర జల సంఘానికి చెందిన ఎ.సతీశ్‌కు కూడా అవార్డు దక్కింది.

# పదిరోజుల పాటు వైకుంఠం ఏకాదశి దర్శనాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రత్యేక దర్శనావకాశం అందుబాటులో ఉండనుంది. టిటిడి బోర్డు సమావేశ వివరాలను ఛైర్మన్ బిఆర్ నాయుడు మీడియాకు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భక్తుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈసారి సాధారణ భక్తులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు టీటీడీ స్పష్టం చేసింది. పది రోజుల కాలంలో 182 గంటల దర్శన సమయం ఉండగా.. అందులో 164 గంటలు సాధారణ భక్తులకే ప్రత్యేకంగా కేటాయిస్తున్నట్లు టీటీడీ తెలిపింది. మొదటి 3 రోజులు రూ.300, శ్రీవాణి దర్శనాలు రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది.. వైకుంఠ దర్శనాల ప్రారంభయ్యే మూడు రోజులు రూ.300 దర్శనం, శ్రీవాణి దర్శనం రద్దు చేయబడ్డాయని.. జనవరి 2 నుండి టికెట్ కేటాయింపు ఉంటుందని ప్రకటించింది.. జనవరి 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు రూ.300 దర్శన టికెట్లు 15,000 వేల చొప్పున విడుదల చేయనున్నారు.. శ్రీవాణి దర్శనాలకు సంబంధించిన టికెట్లు 1,000 చొప్పున అందుబాటులో ఉంచుతారు.. ఈ టికెట్లు సాధారణ పద్ధతిలో ఆన్‌లైన్ ద్వారా జారీ అవుతాయి. మొదటి మూడు రోజులకు ఈ–డిప్ సిస్టమ్ ద్వారా అంటే, డిసెంబర్ 30, 31 మరియు జనవరి 1వ తేదీల దర్శనాలకు అనుమతి ఇస్తారు.. ఈ–డిప్ ద్వారా టికెట్లు కేటాయింపు జరుగుతుంది. నవంబర్ 27 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు రిజిస్ట్రేన్ అవకాశం ఉంటుంది.. డిసెంబర్ 2న లాటరీ విధానంలో ఎంపికైన వారికి టోకెన్ల కేటాయిస్తారు.. టీటీడీ వెబ్‌సైట్‌తో పాటు.. మొబైల్ యాప్, వాట్సాప్ సిస్టమ్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్, టోకెన్ కేటాయింపు పారదర్శకంగా జరుగుతుందని అధికారులు తెలిపారు. వైకుంఠ ద్వారా దర్శనం సందర్భంగా స్థానికులకు ప్రత్యేక కేటాయింపులు చేసింది టీటీడీ.. తిరుమల?తిరుపతి ప్రాంత భక్తులకు.. జనవరి 6, 7, 8 తేదీల్లో రోజుకి 5,000 టోకెన్లు కేటాయించ నున్నారు. ఈ ఏడాది వైకుంఠ దర్శనాల సందర్భంగా వీఐపీ బ్రేక్ దర్శనం, ప్రత్యేక దర్శనం ఏడు రోజులపాటు రద్దు చేయబడింది. అత్యవసరంగా వచ్చే ప్రముఖులకు మాత్రమే దర్శనం కల్పించబడుతుంది అని టీటీడీ స్పష్టం చేసింది.. క్యూలైన్‌లో నేరుగా నిల్చుని వచ్చే భక్తులకు కూడా వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ తెలిపింది. తిరుమలలో భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో టీటీడీ అన్ని ఏర్పాట్లు ముమ్మరం చేసింది. కాగా, వైకుంఠ ద్వారా దర్శనానికి ప్రతీ ఏడాది భక్తులు తిరుమలకు పెద్ద సంఖ్యలు తరలివచ్చే విషయం విదితమే. ఇకపోతే పరకామణి కేసులో దోషులను కఠినంగా శిక్షించాలని, ఎవ్వరినీ వదలరాదని బోర్డు కోరింది.తితిదే ధర్మకర్తల మండలి సమావేశంలో కీలక తీర్మానం చేశారు. పరకామణి చోరీ ఘటనపై మరోసారి పోలీసులకు ఫిర్యాదు చేయాలని, లోక్ అదాలత్‌లో రాజీ వెనుక కుట్రదారులను తేల్చేలా విచారణ జరపాలని తీర్మానం చేశారు. గతంలో నమోదైన కేసు పరిధి పరిమితంగా ఉండటంతోపాటు, ఇటీవల కాలంలోనూ మరికొన్ని చోరీ ఘటనల దృష్ట్యా మరో కేసు నమోదు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు తిరుమల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తీర్మానించారు. అలాగే అమరావతిలో వేంకటేశ్వరాలయం శంకుస్థాపనలో సిఎం పాల్గొంటారని ఛైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు. ?

# కామన్‌వెల్త్ లర్నింగ్‌తో ఓపెన్ వర్సిటీ ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచడంతో పాటు వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలను బలోపేతం చేయడంతో పాటు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఒక నాలెడ్జ్ హబ్ గా తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ మేరకు దాని సిఇవో అధ్యక్షుడు పీటర్ స్కాట్ కు ముఖ్యమంత్రి వివరించారు. ఈ సమావేశంలో కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ అధ్యక్షుడు పీటర్ స్కాట్, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, వైస్ చాన్స్ లర్ ఘంటా చక్రపాణి, సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో సరికొత్త రికార్డు..

## 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి రూ.560 కోట్లు జమ: మంత్రి నాదెండ్ల

**నవంబర్ 18 ఆంధ్ర ప్రగతి :**

రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తున్నామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. మంగళవారం నాటికి 32,793 మంది రైతుల నుంచి 2,36,284 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి, వారి ఖాతాల్లో రూ.560.48 కోట్లను జమ చేశామని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఇది 30 శాతం అధికమని ఆయన వెల్లడించారు. విజయవాడ రూరల్ కానూరులోని సివిల్ సప్లైస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ధాన్యం కొనుగోళ్ల పురోగతిని వివరించారు.

రైతులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ, నిజాయతీగా కొనుగోళ్లు జరుపుతున్నామన్నారు. క్షేత్రస్థాయిలో దాదాపు 16,000 మంది సిబ్బంది ఈ ప్రక్రియలో నిమగ్నమై ఉన్నారని, జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గత ఏడాది ఇదే సమయానికి 1,81,885 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు జరిగిందని, ఈసారి ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడం వల్లే కొనుగోళ్లు పెరిగాయని అన్నారు. ధాన్యం అమ్మిన వారిలో చిన్న, సన్నకారు రైతులతో పాటు 6,600 మంది కౌలు రైతులు కూడా ఉన్నారని వివరించారు.

ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో డబ్బులు చెల్లిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామని మంత్రి మనోహర్ తెలిపారు. ఈ ప్రక్రియను ఒక సవాలుగా తీసుకుని, దేశంలోనే తొలిసారిగా 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని గర్వంగా చెప్పారు. గుంటూరు జిల్లాకు చెందిన పత్తిపాటి సుబ్బారావు అనే రైతు ఖాతాలో 6 గంటల్లోనే రూ.2.08 లక్షలు, ఏలూరు జిల్లా భీమడోలుకు చెందిన నీలం త్రిమూర్తులు ఖాతాలో 5 గంటల్లోనే డబ్బులు జమ చేశామని ఉదాహరణగా పేర్కొన్నారు.

సాంకేతికతను వినియోగిస్తూ రైతులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. దేశంలోనే మొదటిసారిగా వాట్సాప్ ద్వారా రైతులు తమ ధాన్యాన్ని ఏ రోజు, ఏ మిల్లుకు అమ్మాలో వారే నిర్ణయించుకునే వెసులుబాటు కల్పించామని తెలిపారు. 73373 59375 నంబర్‌కు 'హాయ్' అని సందేశం పంపితే, షెడ్యూల్ వివరాలు వాట్సాప్‌లోనే వస్తాయని, ఇప్పటివరకు 500 మంది రైతులు ఈ సేవలను వినియోగించుకున్నారని వివరించారు.

రానున్న అల్పపీడన తుపాను హెచ్చరికల నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి మనోహర్ హామీ ఇచ్చారు. రైతు భరోసా కేంద్రాల్లో 50 వేల టార్పాలిన్లను అందుబాటులో ఉంచామని, ఇప్పటికే 19 వేల టార్పాలిన్లను ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. గోనె సంచుల కొరత లేకుండా 6.34 కోట్ల గోతాలను సిద్ధం చేశామన్నారు. ఈ సీజన్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఎండీ ఎస్. ఢిల్లీ రావు కూడా పాల్గొన్నారు.

# ఉద్యోగాలకే మా ప్రాధాన్యం..

(మొదటి పేజీ తరువాయి)

రేడియేషన్ వంటి ఆందోళనలు ఉన్నప్పటికీ, స్థానిక ప్రజలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఆ కథనం పేర్కొంది. ఈ విషయాన్ని ఉటంకిస్తూ, గూగుల్ డేటా ప్రాజెక్టు విలువ ప్రజలకు తెలుసని లోకేశ్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రంలో ప్రపంచ స్థాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్‌లను నిర్మించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ హబ్‌ల ద్వారా నూతన ఆవిష్కరణలు ఊపందుకుంటాయని, సాంకేతికంగా రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ లక్ష్యం కేవలం పెట్టుబడులను ఆకర్షించడమే కాదని, తద్వారా యువతకు ఉపాధి కల్పించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమని ఆయన పేర్కొన్నారు.

# 20న నితీశ్ ప్రమాణస్వీకారం

## సిఎం చంద్రబాబుకు ఆహ్వానం

అమరావతి, **నవంబర్ 18 ఆంధ్ర ప్రగతి :**:బిహార్ రాజధాని పాట్నాలో జరిగే సీఎం నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సీఎం చంద్రబాబుతోపాటు మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నారు.బిహార్ ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్ మరోసారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అందుకు ముహూర్తం ఖరారు అయింది. సీఎం నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావాలని సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌లకు ఆహ్వానం అందింది. నవంబర్ 20వ తేదీన వీరు బిహార్ వెళ్లనున్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే తరఫున ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆ రాష్ట్ర పారిశ్రామికవేత్తలతో ఏర్పాటు చేసిన పలు సమావేశాల్లో మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సంబంధించిన వివరాలను బిహార్‌లోని పారిశ్రామికవేత్తలకు మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా వివరించారు. 243 అసెంబ్లీ స్థానాలు ఉన్న బిహార్ అసెంబ్లీకి రెండు విడతలుగా.. నవంబర్ 6, 11 తేదీల్లో పోలింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికల ఫలితాలను నవంబర్ 14వ తేదీన లెక్కించారు. ఈ ఎన్నికల్లో బిహార్ ఓటరు ఎన్డీయేకు వరుసగా మరోసారి పట్టం కట్టాడు. జేడీ (యూ) అధినేత నితీశ్ కుమార్ మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. అందుకోసం రాజధాని పాట్నాలో ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. ఈ సీఎం నితీశ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి.. ఎన్డీయే భాగస్వామ్య పక్షాల పార్టీల అధినేతలు, మిత్రపక్షాలతోపాటు దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతోపాటు ఆయన కేబినెట్ సహచరులంతా హాజరువుతారని సమాచారం. సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారీ ఎత్తున ప్రముఖులు వస్తుండడంతో.. పాట్నాలో భారీగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

## సర్,ఓట్ చోరీకి వ్యతిరేకంగా

# కాంగ్రెస్ పోరు

(మొదటి పేజీ తరువాయి)

జరిగినా దానిని వెంటనే పార్టీ నేతలు సవాలు చేయాలని కాంగ్రెస్ కోరింది. మంగళవారంనాడిక్కడ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన సమావేశంలో 12 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల పార్టీ నేతలు, వర్కింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పాల్గొన్నారు. కాంగ్రెస్ వర్గాల సమాచారం ప్రకారం, ఎస్ఐఆర్ పూర్తి భిన్నమైన స్వభావం కలిగి ఉందని, గతంలో ఈ పక్రియ చేపట్టినప్పుడు తీసుకున్న సమయంతో పోల్చుకుంటే చాలా తక్కువ వ్యవధిలో పూర్తిచేయాలనే ఆరాటమే కనిపిస్తోందని మెజారిటీ నేతలు సమావేశంలో అభిప్రాయపడ్డారు. తగినంత మంది బూత్ స్థాయి ఏజెంట్లను ఏర్పాటు చేసి వారికి శిక్షణ ఇచ్చినట్టు రాష్ట్రాల నేతలు పార్టీ అధిష్ఠానానికి వివరించారు. దీనిపై కేంద్ర నాయకులు స్పందిస్తూ, ముసాయిదా జాబితా నుంచి ఉద్దేశపూర్వకంగా ఎవరినైనా తొలగించినా, బోగస్ ఓటర్లను చేర్చినా వెంటనే అభ్యంతరాలు లేవనెత్తాలని పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశర చేసింది. బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యంతరాలను నమోదు చేయకపోవడం వల్లే ఓటర్ల జాబితా సరిగానే ఉందని, పార్టీలు ఎలాంటి అభ్యంతరాలు చెప్పలేదని ఎన్నికల కమిషన్ ప్రకటించుకున్నట్టు పేర్కొంది. బిహార్ తరహాలో కాకుండా ఈసారి ముసాయిదా జాబితాలో ఎలాంటి అవకతవకలు కనిపించినా లీగల్ టీమ్‌ల సాయంతో అభ్యంతరాలు తెలియజేయాలని, ÷నైల్ లిస్ట్ తర్వాత కూడా అప్పీల్స్ చేయాలని పార్టీ కేంద్ర నాయకులు సూచనలు చేశారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఎస్ఐఆర్ ఎక్సర్‌సైజ్‌పై మానిటర్ చేసే మెకానిజం ఉన్నా చిన్న పార్టీలకు ఆ అవకాశం లేకపోవడాన్ని ప్రశ్నించారు. ఏ ఒక్కరు ఓటు కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత ఈసీపై ఉందని, దాన్ని పార్టీల మీద నెట్టేయకూడదని అన్నారు. బీజేపీ షాడోలో ఈసీ పనిచేయరాదని, ఓట్ల చోరీకి ఎస్ఐఆర్ పక్రియను ఆయుధంగా చేసుకోరాదని ఖర్గే అన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 19 నవంబర్ 2025

# పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి.

## పరిశ్రమలు ఏర్పాటుతో జిల్లా అభివృద్ధి చెందుతుంది. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 18:**
సింగిల్ డెస్క్ విధానం ద్వారా జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి వారి ద్వారా అందిన దరఖాస్తులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు.
మంగళవారం పట్టణంలోని డ్వామా కార్యాలయంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధ్యక్షతన నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ... జిల్లాలో గత త్రైమాస కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతులు కోరుతూ మొత్తం 686 దరఖాస్తులు అందగా సింగిల్ డెస్క్ విధానంలో ఆయా శాఖల ద్వారా 652 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేశారని 32 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయన్నారు. పరిశీలనలో ఉన్న దరఖాస్తులు అన్నింటి పైన నిర్దిష్ట గడువులోపున తగిన పరిష్కారం అందించాలని పర్యావరణ పరిరక్షణ



ఫ్యాక్టరీస్ శాఖల అధికారులను ఆదేశించారు.
చిన్నా మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహం కొరకు పెట్టుబడి రాయితీ పావలా వడ్డీ విద్యుత్తు సేల్ టాక్స్ తదితర రాయితీల కింద జిల్లాలో ఉత్పాదన సేవా రంగాల్లోని 4, యూనిట్లకు మొత్తం 11.14 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాల జారీకి కమిటీ ఆమోదం తెలియజేసింది. పరిశ్రమల ఏర్పాటుతో జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలన్నారు.
ఈ సమావేశంలో సభ్యులందరికీ నూతనంగా



ప్రవేశపెట్టిన పారిశ్రామిక విధానాల ఆచరణ కొరకు విడుదల చేసిన విధివిధానాలను వివరించి నూతన పరిశ్రమల స్థాపనకు వారు సహకరించవలసిందిగా జనరల్ మేనేజర్ వారు అభ్యర్థించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎస్ మహబూబ్ బాషా, ఎల్డిఎం రవీందర్ కుమార్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈ ఈ కిషోర్ రెడ్డి, డిపిఓ లలిత భాయ్, రవాణా శాఖ అధికారి వివిధ శాఖల జిల్లా అధికారులు పరిశ్రమల అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇంటి స్థలాల మంజూరుకు చర్యలు తీసుకోవాలి.

**ప్రతి తాసిల్దార్ కార్యాలయంలో పిజిఆర్ఎస్ అర్జీలు ఆన్లైన్ చేయాలి.**

**జిల్లాలో అర్హులందరికీ శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందజేయాలి.**

**ప్రతి కార్యాలయం నుంచి ఈ ఆఫీస్ ద్వారా ఫైళ్ళు పంపాలి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 18:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హౌసింగ్ కొత్త స్కీమ్ గురించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి అర్హులకు ఇంటి స్థలాల మంజూరుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తహసీల్దారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తహసీల్దార్లతో పలు రెవెన్యూ అంశాలపై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించాలనే ఉద్దేశంతో ముందుకు వెళుతుందని హౌసింగ్ నూతన విధివిధానాల ద్వారా రూరల్ పరిధిలో ఉండే లబ్ధిదారులకు 3 సెంట్లు, అర్బన్ పరిధిలో ఉండే లబ్ధిదారులకు 2 సెంట్లు చొప్పున ఇంటి స్థలం కేటాయించడం జరుగుతుందన్నారు. కావున హౌసింగ్ కొత్త స్కీమ్ గురించి ప్రజా ప్రతినిధుల ద్వారా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తహసిల్దార్లకు




సూచించారు. లబ్ధిదారులు ఆయా పరిధిలోని సచివాలయాలలో ఇంటి స్థలాలకు ఆన్లైన్లో అప్లై చేసుకునే విధంగా వారికి తెలియజేయాలన్నారు. ప్రతి సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించే పీజిఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజలు ఇచ్చే దరఖాస్తులను ఆన్లైన్ చేసి వారికి రసీదు ఇవ్వాలన్నారు. తాసిల్దార్ కార్యాలయంలో అర్జీదారుల దరఖాస్తులను ఆన్లైన్ చేయకుండా బాధితులకు సకాలంలో న్యాయం చేయకపోవడంతో వారు జిల్లా కేంద్రంలో జరిగే పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి వస్తున్నారన్నారు. ప్రజల సమస్యలు ఆయా మండల పరిధిలో పరిష్కారమైనట్లయితే బాధితులు ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి జిల్లా కేంద్రాలకు రావాల్సిన అవసరం ఉండదన్నారు. మండల కేంద్రాలలో బాధితుల సమస్యలపై అధికారులు సరిగా స్పందించకపోవడంతో జిల్లా కేంద్రాలకు వస్తున్నారని ఇకనుంచి ప్రతి తాసిల్దార్ కార్యాలయంలో ప్రజలు ఇచ్చే అర్జీని ఆన్లైన్ చేసి వారికి రసీదు ఇచ్చి నిర్దేశించిన గడువు లోపల వారి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. పి జి ఆర్ ఎస్



అర్జీలను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. జిల్లాలో భూ సమస్యలపై రెవెన్యూ సిబ్బంది వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలన్నారు. పట్టా భూములను 22 ఏ లో చేర్చడానికి వీలు లేదని అలా ఎక్కడైనా జరిగినట్లయితే వెంటనే 22 ఏ లో నుంచి పట్టా భూములను తొలగించాలన్నారు.
ఇకనుంచి కార్యాలయపు ఫైళ్ళన్నీ సంబంధిత అధికారుల ఈ సైన్ తో ఈ ఆఫీస్ ద్వారానే తమకు సమర్పించాలని కలెక్టర్ తాసిల్దార్లను ఆదేశించారు. జిల్లా ర్యాంకింగ్ కూడా ఈ ఆఫీస్ ఫైళ్ళు, సంతృప్త స్థాయిలో ఫిర్యాదుల పరిష్కారంపై ఆధారపడి ఉంటుందన్నారు.
జిల్లాలో శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలకు వచ్చిన దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి అర్హులందరికీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పలు రెవెన్యూ అంశాలపై తహసిల్దార్లకు దిశా నిర్దేశం చేశారు.
ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ఆర్డీవోలు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ 97వ ఆత్మగౌరవ దినోత్సవం.

## నిరుద్యోగుల సమక్షంలో కేక్ కట్ చేపించిన రాయలసీమ ఉద్యమ యువ నాయకులు సీమ కృష్ణ రాథోడ్,రవికుమార్.

**ఆంధ్ర ప్రగతి కర్నూలు నవంబర్ 18:** కర్నూలు బిర్లా కాంపౌండ్ లోని విజేత కోచింగ్ సెంటర్లో 97వ రాయలసీమ నామకరణ ఆత్మగౌరవ దినోత్సవం సందర్భంగా నిరుద్యోగుల సమక్షంలో మంగళవారం రాయలసీమ ఉద్యమ నాయకులు సీమ కృష్ణ రాథోడ్,రవికుమార్ కేక్ కట్ చేపించడం జరిగింది .ఈ సందర్భంగా రాయలసీమ విద్యార్థి సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు సీమ కృష్ణ రాథోడ్, రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రవికుమార్ మాట్లాడుతూ 1928 నవంబరు 17%-%18 తేదీల్లో నంద్యాలలో జరిగిన ఆంధ్రమహాసభలో "దత్తమండలం"కు బదులుగా "రాయలసీమ" అనే పేరును ప్రతిపాదించడం చారిత్రక ఘట్టంగా నిలిచిందన్నారు.
1928 నవంబరు 18 ఉదయం జరిగిన ప్రథమ దత్తమండల సమావేశంలో అనంతపురం కాలేజీ




అధ్యాపకుడు చిలుకూరి నారాయణరావు ఈ ప్రాంతానికి "రాయలసీమ" అనే పేరు మరింత గౌరవప్రదమని ప్రతిపాదించారు. సెప్టెంబర్ 8, 1928న ఆయన రచించిన "దత్త" గేయంలో ఈ నేల దత్త కాదు, మహత్తమమైన సీమ అని వర్ణించారు. చరిత్రలో "రాయలసీమ" అనే పదం మొదటగా మట్ల అనంతభూపాలుడి ఆస్థానంలోని "అభిషిక్తరాఘవీయం" కావ్యంలో కనిపించినట్లు తెలియజేశారన్నారు. సీమ వాసులు ఏకగ్రీవంగా ఆమోదించడంతో ప్రాంతానికి శాశ్వతంగా 'రాయలసీమ' అనే పేరు ఏర్పడిందన్నారు. ఈ పేరు ప్రచారంలోకి రావడానికి పప్పూరు రామచార్యులు తన పత్రిక శ్రీ సాధన ద్వారా టార్గెన్ వాయిస్ ఆఫ్ ద రాయలసీమగా ప్రధాన పాత్ర పోషించారన్నారు. రాయలసీమ హక్కుల కోసం నీళు ,, నిధులు నియామకలకై పోరాటం కొనసాగుతుందని అన్నారు.

# శాస్త్రవేత్తల సేవలు చిరస్మరణీయం.

## సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫీ.

**ఆంధ్ర ప్రగతి డోన్ నవంబర్ 18:**
నవంబర్ 18 ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త నీల్స్ బోర్ వర్ధంతి సందర్భంగాడోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యం లో ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త నీల్స్ బోర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ..మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు. నీల్స్ బోర్ పరమాణు నిర్మాణం గురించి, క్వాంటమ్ సిద్ధాంతం (లేదా గుళిక వాదం) గురించి కీలకమైన పరిశోధన చేశాడు. అణువుల నిర్మాణం, అవి వెలువరించే కిరణాల లక్షణాల ఆవిష్కరణకు గాను ఆయనకు 1922లో నోబెల్ బహుమతి లభించింది. ఆయన శాస్త్రవేత్తయే కాక తత్వవేత్త కూడా. సైన్సు పరిశోధనను ప్రోత్సహించాడు. ఇటువంటి మహానుభావులను ఎల్లవేళలా స్మరించుకుంటూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే మంచి మంచి ప్రయోగాలు చేసి దేశానికి సేవ చేయాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.ం



# పోస్టల్ భీమ ఆపదలో ధీమ.!

## లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఇన్సూయెన్స్ డబ్బులు పంపిణీ.



**ఆంధ్ర ప్రగతి మహానంది (గోపవరం) నవంబర్ 18:** మహానంది మండల పరిధిలోని గోపవరం గ్రామంలో పోస్టల్ ఇన్సూరెన్స్ డబ్బులను చెక్కులను సంబంధిత లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. పోస్టల్ ఇన్సూరెన్స్ చెల్లించడం ద్వారా ఆపదలో బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం ఒక ధీమాగా ఉంటుందని గోపవరం గ్రామ పెద్దలు, అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏఎస్పి కె. సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. గ్రామానికి చెందిన కేడం కిషోర్ కుమార్ ప్రమాదంలో మరణించారని ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి పోస్టల్ ఇన్సూరెన్స్ ద్వారా రూ. 5,00,000/- విలువైన బీమా సొమ్ము చెక్కుల రూపంలో కుటుంబ సభ్యులకు ఏ ఎస్ పి చేతుల మీదుగా అందజేశారు. కుటుంబంతో ఉన్న రెండు పాలసీలకు సంబంధించిన రూ. 1,775 మరియు రూ. 10,650 మొత్తాన్ని చెల్లించగా బీమా శాఖ ద్వార బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందన్నారు. భీమా పరిహారం రూ. 5,25,992/- అందజేయడం జరుగిందన్నారు. ఈ సందర్భంగా ఏఎస్పి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల సంక్షేమం మరియు హక్కుల పరిరక్షణ కోసం పోస్టల్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోస్టుమాస్టర్ శ్రీ రామాలు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సౌదీ రోడ్డు ప్రమాదంలో మరణించిన మృతుల సంతాప దువాలో పాల్గొన్న మంత్రి ఎన్ ఎండి ఫరూక్.



**ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 18:**సౌదీ అరేబియాలో జరిగిన భయంకర రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన 42 మంది ప్రాణాలు కోల్పోవడం మాటల్లో చెప్పలేనంత విషాదం. ఈ ఘటన ప్రతి మనసును కలిచివేసిందన్నారు. ఈ బాధాకర సందర్భంలో, మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్,వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ గారు,హజ్ కమిటీ చైర్మన్ షేక్ హాసన్ గారు,మైనారిటీ సంక్షేమ శాఖ సలహాదారు ఎంఏ షరీఫ్ ప్రగాఢ శోకంతో ప్రత్యేక సంతాప దువాలో పాల్గొన్నారు. అనంతకరుణమయూడైన అల్లాహ్ మరణించిన వారికి మగ్ఫిరత్ అందించి వారి ఖబర్ ను తన నూర్ తో నింపి వారికి జన్నతుల్ ఫిర్దౌస్ నందు ఉన్నత స్థానాలు ప్రసాదించాలని ఈ కష్ట సమయంలో మృతుల కుటుంబికులకు సహనం మరియు ధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.

# కేశవరెడ్డి స్కూల్ పై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 18:** నంద్యాల పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ లోని కేశవరెడ్డి స్కూల్ నందు పదవ తరగతి విద్యార్థి ప్రజ్వల్ ఈనెల 10తేది న ఆత్మహత్య చేసుకుని మరణించడం జరిగినది నేషనల్ ట్రైబల్ స్టూడెంట్స్ ఫెడరేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగసారి సుంకన్న మరియు రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్ బాలకృష్ణ నాయక్ లు మాట్లాడుతూ.. నంద్యాల పట్టణంలోని కేశవరెడ్డి స్కూల్లో పదవ తరగతి చదువుతున్నటువంటి ప్రజ్వల్ అనే విద్యార్థి పదవ తారీకు మరణించే మూడు రోజుల ముందు వరకు ప్రజ్వల్ యొక్క హాజరును ఆన్లైన్లో నమోదు చేయడం ఒక అనుమానం అయితే అక్కడ కేశవరెడ్డి స్కూల్లో నందు పదవ తరగతి విద్యార్థులను గ్రేడ్లుగా విభజించి విద్య బోధన చేయడం ఇవన్నీ ఆ విద్యార్థి యొక్క మరణానికి అనుమానాలకు దారి తీసే విధంగా ఉన్నాయని ఈ గ్రేడ్లుగా విభజించడం వల్ల ప్రజ్వల్ అనే విద్యార్థి మానసిక క్షోభ కు గురి అయినట్లుగా అనుమానాలకు దారితీస్తున్నాయని విద్యార్థి సంఘాలు వాపోతున్నాయి కావున తక్షణమే ఆ స్కూలు పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ని డిమాండ్ చేయడం జరిగినది.

# మున్సిపల్ కార్మిక సమస్యల పరిష్కారం కోసం విధులు బహిష్కరించి మెరుపు సమ్మె.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 18:**
నంద్యాల పురపాల శాఖలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 24వ తేదీ మరియు 26 తేదీల్లో ఏఐటియుసి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి మెరుపు సమ్మె చేయనున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎం.రమేష్ బాబు మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఓబులేష్ నంద్యాల మున్సిపల్ యూనియన్ నాయకులు ప్రతాప్, రంజిత్,శివరాముడు పబ్లిక్ టాయిలెట్ వర్కర్ యూనియన్ నాయకురాలు ఈశ్వరమ్మ సుబ్బమ్మ లు మున్సిపల్ కార్యాలయం ముందు ముఖ్య నాయకుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ15 నెలలుగా నంద్యాల మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసిన స్థానిక మునిసిపల్ కమిషనర్ గాని రాష్ట్ర స్థాయి అధికారులు గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ సమస్యల పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు,తప్పని పరిస్థితిలో మా తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం విధులు బహిష్కరించి మెరుపు సమ్మె చేయనున్నట్లు ఈ సందర్భంగా




హెచ్చరించారు. శానిటేషన్ వర్కర్లకు కనీసం పొరకలు, కాలువలు ఎత్తడానికి కావలసిన పరికరాలు కానీ హెల్త్ కిట్స్ గాని చివరికి చెప్పులు,కొబ్బరి నూనె, సబ్బులు యూనిఫామ్స్ కొన్ని కార్మికులకు ఇవ్వడానికి కూడా డబ్బులు లేవని చెప్పడం అధికారులకు పాలకులకు ఏమాత్రం బాధ్యత ఉందో అర్థం అవుతుందన్నారు. అనేకమంది శానిటేషన్ కార్మికులు మరణించారని వారి కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం లోకి తీసుకోవాలని ఎన్నోసార్లు వినతించాం ఆందోళన నిర్వహించాం దాని పట్టించుకోవడంలేదని రాష్ట్రస్థాయి అధికారులు మరణించిన వారి కుటుంబంలో ఆ పనిలోకి ఉద్యోగం లోకి తీసుకోవాలని చెప్పినా కూడా పెడచెవిన పెడుతున్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ పరిధిలో జనాభా పెరిగి విస్తరించి ఉన్న తక్కువ మందితో పని భారంగా మారి అనేక జబ్బులకు గురి అవుతున్నారన్నారు మున్సిపల్ విధుల్లో మరణించిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగంలోకి తీసుకోవాలని వేడుకున్న పట్టించుకోని పరిస్థితి ఎంత నిర్లక్ష్యం అర్థం అవుతుంది లక్షల రూపాయలు మున్సిపల్ కార్మికుల పెండింగ్లో పిఎఫ్ ఉంది ఈఎస్ఐ హాస్పిటల్ లో సౌకర్యాలు కూడా లేవు అనగారిన పేద శానిటేషన్ వర్కర్లకు ఇంటి స్థలాలు ఇవ్వడం లేదు పక్కా గృహాలు మంజూరు చేయడం లేదు విద్య వైద్యం కూడు,గుడ్డ,గూడు ప్రాథమిక హక్కు వాటిని ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసి సాంఘిక సామాజిక భద్రతను మరచి నిర్లక్ష్యం చేయడమే కాక సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కనీస వేతనం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆదేశం ఉన్న పట్టించుకోని ఈ పాలకుల కార్మిక పేదల ద్రోహానికి వ్యతిరేకంగా విధులు బహిష్కరించి మెరుపు సమ్మెకు వెళు తున్నామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య రమేష్ బాబులు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# మహానందీశ్వర స్వామి దేవాలయంలో
# వైభవంగా లక్ష బిల్వార్చన కార్యక్రమం.


**మాసా శివరాత్రి సందర్భంగామహాన్యాస పూర్వక రుద్రాభిషేకం.-మధ్యాహ్నం భక్తులకుఅన్నదాన కార్యక్రమం.**

**-సాయంత్రం స్వామి వాళ్లకు గ్రామ ఉత్సవం కోలాటం.-పూజల్లో భారీగా పాల్గొన్న మహిళలు భక్తులు.**









**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 18:**
సంవత్సరంలోని అన్ని మాసాల్లోకెల్లా కార్తీక మాసం ఈశ్వరునికి ఎంతో ఇష్టమైన మాసం. ఈ మాసంలో మాస శివరాత్రి విశిష్టమైన రోజు, కార్తీకమాసం మాసా శివరాత్రి భక్తులు ఈశ్వరుని ప్రసన్నం చేసుకోవడానికి ఎంతో పవిత్రమైన రోజు.కార్తీక మాసంలో భక్తులు నిష్టతో స్వామివారికి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.పరమశివుడికి ప్రీతికరమైన రోజు కావడంతో మహిళలు పెద్ద ఎత్తున పూజల్లో పాల్గొన్నారు. నంద్యాల పట్టణంలోని కోటవీధిలో ఉన్న మహానందిశ్వర (బ్రహ్మానందీశ్వర) స్వామి దేవాలయంలో కార్తీక మాసం మాసా శివరాత్రి సందర్భంగా వైభవంగా లక్ష బిల్వాచన కార్యక్రమం నిర్వహించారు.ఈ దేవాలయంలోని ప్రధాన అర్చకులు రాచకొండ మురళీ కృష్ణ శర్మ,కృష్ణ గిరి సురేష్ శర్మ ల ఆధ్వర్యంలో దేవస్థానం కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో.. పూజలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం మాస శివరాత్రి సందర్భంగా ప్రాతః కాల సమయంలో స్వామివారికి వేద మంత్రోచ్చారణలతో పరమేశ్వరునికి పంచామృతలతో మహన్యాస పూర్వక రుద్రాభిషేకం వైభవంగా నిర్వహించారు. స్వామివారికి గంగా జలంతో అభిషేకాలు నిర్వహించారు.మహిళలు మరియు భక్తులు స్వామివారికి పంచాంబృత అభిషేకాలు నిర్వహించారు.అనంతరం మహిళలు లక్ష బిల్వార్చన,లక్ష కుంకుమార్చనలు చేశారు. శివయ్య ఆజ్ఞ లేనిది చీమైనా ఉంటదని గుర్తు చేసుకుంటూ తెలిసో,తెలియక చేసిన పాపాలు ఈ ఒక్క పూజలు పాల్గొంటే ఆ శివయ్య అంగ్రహిస్తారని భక్తుల నమ్మకం.నవ నందులకు నిలయమైన నంద్యాల లో మహానందిశ్వర స్వామి (బ్రహ్మానందీశ్వర) దేవస్థానంకు ఎంతో ప్రత్యేకత ఉన్నది. కార్తీక మాసం లో శివ నామ స్మరణతో మారుమోగాయి. అనంతరం మధ్యాహ్నం భక్తులకు పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ చేశారు.సాయంత్రం స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ గ్రామస్థానంలో కార్తీక దీపాలతో మహిళలు స్వామివారికి స్వాగతం పలుకుతూ వెళుతుండగా కోలాటం భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో



భక్తులు పాల్గొన్నారు.మరో మూడు రోజుల్లో కార్తీక మాసం ముగుస్తుండడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు.



## చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయరాదు.
### ఎంపీడీవో మహబూబ్ దౌలా.



**ఆంధ్ర ప్రగతి మహానంది, నవంబర్ 18:**
మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని ఎంపీడీవో మహబూబ్ దౌలా మంగళవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజలు తమ ఇంటి వ్యర్థాలను పంచాయతీ కేటాయించిన వాహనంలోనే వేయాలని ఆయన సూచించారు. ఇష్టం వచ్చినట్లుగా ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయరాదని, పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో భార్గవి లత, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రవీణ్ కుమార్, వైయస్సార్సీపీ నేత రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి కొండా మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మాతృత్వం ఒక వరం.. దత్తత దానికి మార్గం.!
### ఆత్మకూరు సిడిపిఓ కోటేశ్వరమ్మ.




**ఆంధ్ర ప్రగతి మహానంది, నవంబర్ 18:**
మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని మోడల్ స్కూల్లో దత్తత మాసం నవంబర్ 2025 లో భాగంగా దత్తత ప్రక్రియ పై అవగాహన కార్యక్రమం ఆత్మకూరు సిడిపిఓ కోటేశ్వరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ..పిల్లలు లేనివారు అనాధ పిల్లలను దత్తత తీసుకోవడం ద్వారా వారికి మంచి భవిష్యత్తును, మంచి కుటుంబాన్ని ఇచ్చిన వారవుతారని తెలిపారు.విద్యార్థులు వారి బంధువులు,చుట్టుపక్కల వారికి చట్ట బద్ధమైన దత్తత గురించి తెలియజేయాలని తెలిపారు.బాలికలు యుక్త వయస్సులో ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా మంచిగా చదువుకొని, మంచి భవిష్యత్తుని రూపొందించుకోవాలన్నారు. అనంతరం బాల్యవివాహాల వివాహాల వల్ల కలిగే నష్టాల, ఫోక్సో చట్టం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ, సంరక్షణ అధికారి దర్గయ్య, బాలల పరిరక్షణ విభాగం ఓ ఆర్ డబ్ల్యు సునంద,ఆత్మకూరు ప్రాజెక్టు సూపర్వైజర్స్ కవిత, రమాదేవి, కోమల,జయలక్ష్మి, ప్రిన్సిపల్ లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

## చోరీకి పాల్పడిన నిందితుడు అరెస్టు

**నిందితుడి నుండి 9 లక్షల 25 వేల విలువ గల ప్రాపర్టీ రికవరీ స్వాధీనం.**

**కర్నూల్ డిఎస్పి కార్యాలయంలో వివరాలు వెల్లడించిన... కర్నూల్ డిఎస్పీ బాబు ప్రసాద్.**

**ఆంధ్ర ప్రగతి కర్నూలు క్రైమ్ నవంబర్ 18:**
కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు, కర్నూలు డిఎస్పి బాబు ప్రసాద్ పర్యవేక్షణలో కోడుమూరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ తబ్రేజ్ మరియు సి . బెళగల్ పోలీస్ స్టేషన్ ఎస్సై యు.. వేణు గోపాల్ రాజు ఆధ్వర్యంలో, ఎఎస్సైలు నాగయ్య , హెడ్ కానిస్టేబుల్ తిమ్మప్ప, కానిస్టేబుల్ లు మల్లికార్జున, సుధాకర్, భాస్కర్, సుధర్శన్ మరియు సత్యరాజు లు ప్రత్యేక బృందంగా ఏర్పడ్డారు. క్రైమ్ నెం. 155/2025 పై దర్యాప్తు ను కొనసాగించగా నేరముకు పాల్పడిన నిందితుడు గా ఉన్న గిర్నీ వెంకటేష్,( 45 సం లు) తండ్రి తిమ్మన్న తిమ్మం దొడ్డి గ్రామం, సి బెళగల్ మండలం. నేరానికి పాల్పడినటువంటి ముద్దాయి అయిన గిరిని వెంకటేష్ ని ఈరోజు ఉదయము 11 గంటల సమయంలో సి.బెళగల్ గ్రామం నుండి చింతామానుపల్లి గ్రామునకు పోవు దారిలో ఉన్న గుట్టల నాగమ్మ గుడి వద్ద సి.బెళగల్ పోలీసులు అరెస్ట్ చేశారు. కర్నూల్ డిఎస్పీ బాబు ప్రసాద్



నిందితుని వివరాలను కర్నూల్ డీఎస్పీ కార్యాలయంలో వెల్లడిస్తూ మాట్లాడారు.సి. బెళగల్ పోలీసుస్టేషన్ పరిధిలోని తిమ్మందొడ్డి గ్రామంలో సెప్టెంబర్ 25 న దొంగతనం జరిగిందని తిమ్మందొడ్డి గ్రామానికి చెందిన తెలుగు చిన్న రెడ్డి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు దొంగతనాల కేసులు, ప్రాపర్టీ కేసులలో దర్యాప్తులు వేగవంతం చేయడం జరిగిందన్నారు. పాతనేరస్తులను విచారణ చేయడం , సిసి కెమెరాల ఫుటేజిలను వర్క్ ఔట్ చేయడంతో ఈ నిందితుడి గుర్తించి పట్టుకున్నామన్నారు. సి. బెలగల్ మండలం, తిమ్మం దొడ్డి గ్రామానికి చెందిన గిర్ని వెంకటేష్ (45) నుండి సుమారు 9 తులాల బంగారు ఆభరణాలు , సుమారు 55 తులాల వెండి , లక్ష రూపాయల నగదు స్వాధీనపరచుకుని అరెస్ట్ చేయడమైనదన్నారు.రికవరి చేసిన ప్రాపర్టీ ని సంబంధిత యజమానులకు కోర్టు ద్వారా అప్పగించడం జరుగుతుందన్నారు. ముద్దాయిని ఈ రోజు రిమాండు కు పంపించడం జరుగుతుందన్నారు.ఇతని పై ఏమైనా పాత కేసులు ఉన్నాయా అని విచారణ చేస్తున్నామన్నారు. ఇతని వేలిముద్రలను సేకరించి అన్ని కోణాల్లో విచారిస్తున్నామన్నారు. ప్రాపర్టీ కేసుల పై పకడ్బందీగా దర్యాప్తులు చేపడుతున్నామన్నారు. ఈ ప్రెస్ మీట్ ల కర్నూలు డిఎస్పీ తో పాటు కోడుమూరు సిఐ తబ్రేజ్ , సి. బెళగల్ ఎస్సై వేణుగోపాల్ రాజు , సిబ్బంది ఉన్నారు.

## జనగణనలో కులగణన జరగాల్సిందే.!

**మతోన్మాద బిజెపిని దేశం నుండి తరిమికొట్టాలి. - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగ నాయుడు.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 18:**
నంద్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక టేక్కే మార్కెట్ యార్డ్ నుండి అబ్దుల్ కలాం ఆజాద్ సెంటర్ (మున్సిపాలిటీ) వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, మహిళా సమితి సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ బాబు, ఏ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కాలింగిరి రాముడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ దేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ శక్తులు సనాతన ధర్మాన్ని అడ్డుపెట్టుకొని మహిళలు దళితులు గిరిజనులు మైనార్టీ మైనారిటీలపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి దాడి జరిగితే ఇంతవరకు స్పందించలేదన్నారు. మరి సామాన్యులపై దాడులు జరిగితే పరిస్థితి ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 2023 వ సంవత్సరం నేషనల్ క్రైమ్ రేట్ ప్రకారం దళితుల మీద 57,789, ఎస్టీలు ఆదివాసుల మీద 12950, మహిళల మీద నాలుగు లక్షల 48 వేల దాడులు జరిగి కేసులను మొదలయ్యాయి అన్నారు. దేశంలో జీవించాలంటే కేవలం హిందువుల మాత్రమే ఉండాలన్న నిర్ణయానికి బిజెపి ఆర్ఎస్ఎస్ హిందుత్వ శక్తులు అరాచకాలను సృష్టిస్తున్నారన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన 73 74




ప్రకారం ప్రతి మనిషికి స్వేచ్ఛ సమానత్వం ఉందన్నారు. ఇటీవల బీహార్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికలను చూస్తుంటే నరేంద్ర మోడీ నియంతృత్వ పాలనకు ఉదాహరణ అన్నారు. దేశంలో స్వతంత్ర దర్యాప్తు సంస్థలైన ఆర్బిఐ ఈసి సిబిఐ ఈడి సంస్థలను నరేంద్ర మోడీ తమ గుప్పెట్లో పెట్టుకొని పరిపాలిస్తున్నారు. ఇదేవిధంగా దేశాన్ని పరిపాలిస్తే బిజెపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం రమేష్ బాబు మాట్లాడుతూ దేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ శక్తులు కలిసి దళితులు గిరిజనులు మైనారిటీలపై దాడులు చేస్తున్నారన్నారు. దేశంలో అత్యున్నత న్యాయస్థానం అయినటువంటి సుప్రీంకోర్టు జడ్జి పైన దాడి జరిగితే ఇంతవరకు కేసు నమోదు చేసి విచారించలేదన్నారు. నరేంద్ర మోడీ అరాచక పాలనకు బీహార్ రాష్ట్రంలో జరిగినటువంటి ఎన్నికలే ఉదాహరణ అన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ఎలక్షన్లకు ముందు లేదా ఎన్నికల తర్వాత గాని జవాన్లపై దాడులు జరుగుతున్నాయి అన్నారు. ఆ దాడులకు కారణం మైనార్టీలపై రుద్దడం ఎంతవరకు సమంజసం అన్నారు. నరేంద్ర మోడీకి తెలిసిందల్లా దేశాన్ని అంబానీ ఆదనులకు వచ్చి పెట్టడమే అన్నారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య మాట్లాడుతూ బిజెపి మతోన్మాద ఫాసిస్ట్ శక్తులు మణిపూర్ రాష్ట్రంలో గిరిజనులు దళితులు మహిళల పైన జరుగుతున్నటువంటి దాడులను ప్రపంచ దేశాలే ఖండించాయన్నారు. ప్రాంతీయ పార్టీలను తమ గుక్కట్లో ప్రాంతీయ పార్టీలను తమ గుప్పెట్లో పెట్టుకుని తమ రాజకీయ పబ్బం గడుపుతున్నారన్నారు. మతోన్మాద బిజెపి పార్టీ నుండి రాజ్యాంగాన్ని దేశాన్ని కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కే రాధాకృష్ణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్, ఎన్నా భార్గవ్, ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. రియాజ్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి హరినాథ్, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి శివయ్య యాదవ్, మహానంది మండలం కార్యదర్శి సామేలు, ఆత్మకూరు తాలూకా కార్యదర్శి ప్రతాప్, సిపిఐ నాయకులు, సంజీవులు, ప్రతాప్, నర్సింహులు, జిలాని భాష, మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు ముత్తు జాబి, వందలాదిమంది సిపిఐ నాయకులు, మహిళా సంఘం నాయకురాళ్లు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 19 నవంబర్ 2025

# చంద్రబాబు నాయకత్వంలో విశాఖ సీఐఐ సదస్సు సూపర్ సక్సస్.!

**పెట్టుబడులు %డ% మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.**

**2 రోజుల పాటు జరిగిన విశాఖ సీఐఐ సదస్సు. -రాష్ట్ర చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయానికి తెరతీసింది.**



**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె నవంబర్ 18:** ఆంధ్రప్రదేశ్ వంటి కొత్తగా పుట్టి అభివృద్ధిలో ఒనమాలు దిద్దుతున్న రాష్ట్రానికి... 613 ఒప్పందాలతో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం అంటే.. నిజంగా ఇది ఒక గేమ్ ఛేంజింగ్ మూమెంట్ లోకేష్ బాబు యువగళంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని మాట ఇస్తే నేడు ఒక్క సీఐఐ సదస్సు ద్వారానే 16 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించగలడం నిజంగా అద్భుతం కేవలం చంద్రబాబు, లోకేష్ బాబుల చిత్తశుద్ధి, అకుంఠిత దీక్ష, పట్టువదలని విక్రమార్కుల్లా నిరంతరాయంగా వారు చేసిన కృషి ఫలితమే సీఐఐ సూపర్ సక్సస్

విశాఖ సీఐఐ సమ్మిట్ ప్రారంభం కాక ముందే 35 సంస్థలు రూ. 3.65 లక్షల పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు కుదుర్చుకోవడం..సంతోషంతో పాటు ఆశ్చర్యాన్ని కలిగించింది. ఈ సదస్సు ఇంత పెద్ద ఎత్తున విజయవంతం కావడం, పక్క రాష్ట్రాలు అసూయ పడేలా పెట్టుబడులు రావడం వెనుక సీఎం చంద్రబాబు, యువనేత లోకేష్ కృషి దాగి ఉంది.

ఇవి కేవలం ఏదో గాలివాటనా వచ్చిన పెట్టుబడులు ఎంత మాత్రం కాదు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రతీ అడుగు, ప్రతీ సందర్భాన్ని రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా చంద్రబాబుగారి నాయకత్వంలో తామంతా పనిచేశాం. మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనతో నమ్మకమైన సంస్థలు, పరిశ్రమలు, భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టడం ద్వారా స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడం ద్వారా నిరుద్యోగానికి అడ్డుకట్ట వేయగలమనేది కూటమి ప్రభుత్వం యొక్క అపార విశ్వాసం, దీంతో తొలి రోజు నుంచి ప్రతీ రంగానికి సంబంధించి స్పష్టమైన పాలసీల రూపకల్పన, సింగిల్ విండో సిస్టమ్ ద్వారా త్వరితగతిన అనుమతులు వంటి విధానపరమైన అంశాలపై దృష్టి సారించాం. పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రిగా రాష్ట్రంలో రహదారులు, పోర్టులు, రైల్వే, ఎయిర్ పోర్టులు వంటి మౌలిక సదుపాయాల కల్పనపై కూడా ప్రత్యేకంగా దృష్టిసారించాను.

గత ఐదేళ్లలో ప్రతిపక్షం విధ్వంసకర విధానాలతో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన రెన్యూ, హీరో ఫ్యూచర్స్, ఏబీసీ వంటి ప్రధాన కంపెనీలు కూడా, చంద్రబాబు నాయకత్వంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పద్ధతులకు ఆకర్షితులై తిరిగి వెనక్కి రావడం శుభ పరిణామం. సీఎం, యువనేత లోకేష్, సహచర మంత్రులు జాతీయ స్థాయిలో, విదేశాల్లో పర్యటించడం, పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు రోడ్ షోలను నిర్వహించడం, పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని వివరించడం, గత పాలనలో రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న అపనమ్మకాన్ని తొలగించడం, ఇలా ప్రతీ అడుగు అత్యంత అప్రమత్తతో వేయడం ద్వారానే నేడు మన కల సాకారమవుతోంది.

సమాచార శాఖ మంత్రిగా నేను సైతం సీఎం సూచనలతో దుబాయ్, సౌత్ కొరియాలో పర్యటించడం, అక్కడ రోడ్ షో లలో పాల్గొనడం, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు అక్కడ కంపెనీలు, ప్రభుత్వాలతో చర్చించి, వారిని కన్విన్స్ చేయడం జరిగింది.

దీంతో నేడు విశాఖ సిఐఐ సదస్సులో నా శాఖ అయిన సమాచార శాఖకు సంబంధించిన మారిటైమ్ బోర్డు %డ% ఏపీ ఏడిసిఎల్ లతో దాదాపు 38 సంస్థలు రూ. 2..07 లక్షల కోట్ల ఒప్పందాలు చేసుకోవడం ద్వారా 3.06 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి.

గత 17 నెలల కాలంలో గుడ్ గవర్నన్స్, సుస్థిరమైన నాయకత్వం, ధీర్ఘకాలం పాటు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో కొనసాగుతుందనే నమ్మకమే పెట్టుబడిదారుల విశ్వాసం పెంపొందడానికి మరో ప్రధాన కారణం ఈ క్రమంలో ప్రతిపక్షం అక్కసు, తన బులుగు మీడియాలో చేస్తున్నా దుష్ప్రచారాన్ని పట్టించుకునే పరిస్థితిలో నేడు తాము లేము నేడు ఒప్పందాలు కుదుర్చుకున్న 600 కు పైగా కంపెనీలు రాబోయే మూడేళ్లలో గ్రౌండింగ్ అయ్యి, రాష్ట్రంలో ఉత్పాదకత ప్రారంభించడమే లక్ష్యంగా మా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. నేడు సీఐఐ సదస్సు విశాఖలో జరిగినప్పటికీ, మెజార్టీ పెట్టుబడులు మాత్రం రాయలసీమ కేంద్రంగా రావడం.. సీమ అభ్యున్నతిపై కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులన్నీ కేంద్రీకృతం కావడం, ప్రాంతీయ విభేధాలకు కారణమైన రాష్ట్ర విభజనకు దారితీసిన నేపథ్యంలో, నేడు తిరిగి ఆ పరిస్థితి ఉత్పన్నం కాకూడదనే లక్ష్యంతో, అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా.. వికేంద్రీకృత విధానంతో ఆయా సంస్థల స్థాపనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది.

మానుఫ్యాక్చరింగ్, డ్రోన్స్, రీన్యూవబుల్ ఎనర్జీ, టెక్స్ టైల్స్ వంటి రంగాల్లో రాయలసీమ వేగంగా ఎదుగుతుండగా, కోస్తాంధ్రలో క్వాంటం, ఆక్వా, పెట్రో కెమికల్స్ , ఎడ్యుకేషన్, హెల్త్, , మెడికల్, పోర్ట్ ఆధారిత పరిశ్రమలు.. ఉత్తరాంధ్రలో ఐటీ, ఏఐ, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్ రంగాలలో ప్రాధాన్యతనిస్తున్నాం.

సీఐఐ సదస్సు ఫలాలు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో నేడు ప్రతిబింబిస్తోన్నాయి. ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయడమే లక్ష్యంగా ఇప్పటికే ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుతో కూటమి ప్రభుత్వం వికేంద్రీకరణను చేతల్లో చేసి చూపిస్తోంది.

ఈ నేపథ్యంలో నేడు మన పక్క రాష్ట్రాలతో పోటీ పడలన్నా, పెట్టుబడులు రాకతో పాటు, పారిశ్రామికాభివృద్ధి నిరంతరాయంగా కొనసాగాలన్నా.. అది మన విజనరీ లీడర్ చంద్రబాబు నాయకత్వంలోనే సాధ్యం.

కాబట్టి రాష్ట్ర సుస్థిరాభివృద్ధి కోసం తపించే.. కూటమి ప్రభుత్వం ధీర్ఘకాలం పాటు అధికారంలో ఉండటం ద్వారా ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి బలమైన ముద్ర పడుతుందని ప్రజలంతా విశ్వసిస్తున్నారు.... దేశ వ్యాప్తంగా ఎక్కడైనా ప్రజలు అరాచకాలకు వ్యతిరేకంగా అభివృద్ధి దిశగా పనిచేసే బలమైన నాయకత్వంతోనే ఉంటారనే విషయం మరోసారి బీహార్ ఎన్నికల ఫలితాలతోనూ రుజువైంది.

## నంద్యాల జన సైనికుల ఆధ్వర్యంలో..
# ఘనంగా మారాసు గురు బాబు జన్మదిన వేడుకలు.










**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 18:** నంద్యాల జనసేన పార్టీ నేత ప్రజా నాయకుడు మారాసు గురుబాబు జన్మదిన పురస్కరించుకొని నంద్యాల జనసేన పార్టీ కార్యాలయం లో జన సైనికులు మధ్య కేక్ కట్ చేసి ఘనంగా మారాసు గురు బాబు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నంద్యాల జనసైనికుడు "క్యాప్చర్ స్టూడియో" అధినేత సుధీర్ మాట్లాడుతూ.. నంద్యాలలో రాజకీయాల్లో ఓ కమిట్మెంట్ ఉన్న నాయకుడు ఎవరైనా ఉన్నారు అంటే అది ముమ్మాటికి మా జనసేన నాయకుడు మారాసు గురుబాబు అన్న అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని, సొసైటీలో ప్రజల్లో కుల,మత రాజకీయ పార్టీలకు అతీతంగా మా గురు అన్న స్నేహపూర్వకంగా నంద్యాల జనసేన పార్టీలో రాజకీయాలు చేస్తూ ప్రజలతో మెలుగుతున్నారని, ఉద్యోగం లో మరియు రాజకీయంగా మరిన్ని ఉన్నతస్థానాలనుఅధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లుతెలిపారు. అనంత టిడిపి సీనియర్ నాయకులు గాలి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఎవరైనా తెలిసిన వారికి మాత్రమే అండగా నిలబడతామని కానీ మన జనసేన పార్టీ నాయకుడు తమ్ముడు గురుబాబు సాయం అని తన గడప తొక్కిన ప్రతి ఒక్కరికి లేదనకుండా సాయం చేయడం తమ్ముడు గురు బాబు కే చెల్లిందని అటువంటి వారు రాబోయే కాలంలో జనసేన పార్టీలో నంద్యాల లో ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. అనంతరం నంద్యాల జనసేన పార్టీ నాయకులు దండు మురళి కృష్ణ మాట్లాడుతూ.. నంద్యాల పట్టణంలో నాకు అత్యంత సన్నిహితుడు,తమ్ముడు కాపు సంక్షేమసేన - నంద్యాల టౌన్ యువజన అధ్యక్షుడు జనసేన పార్టీ నాయకుడు మారాసు గురుబాబు కొన్ని సంవత్సరాలుగా సొసైటీలో ప్రజల్లో కుల,మత లకు అతీతంగా స్నేహపూర్వకంగా నంద్యాల ప్రజలతో మెలుగుతూ ఉద్యోగంలో మరియు జనసేన పార్టీలో క్రియాశీలకంగా ఉండడం మంచి పరిణామణి అని అలాంటివారు. ఈరోజు పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం సంతోషకరమని విషయమని అర్ధరాత్రి అయినా జనసేన పార్టీ కోసం నిరంతరం కృషి చేసే తమ్ముడు మారాసు గురు బాబు లాంటి జనసేన నాయకుడు నంద్యాల లో జనసేన పార్టీలో ఉండడం మనం చేసుకున్న అదృష్టమని జనసేన నాయకులు దండు మురళి కృష్ణ కొనియాడారు. ఇలానే మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరాసు గురు బాబు, క్యాప్చర్ స్టూడియో" అధినేత సుధీర్ , భాస్కర్, దినేష్ డాన్, మహేష్, సుమన్ , టిడిపి నాయకులు గాలి చంద్రశేఖర్, జర్నలిస్ట్ పవన్ కుమార్ తదితర కూటమి నాయకులు జనసేనకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను పరిశీలించిన అధికారులు.

**- మౌలిక వసతులు కల్పించాలన్న ఎన్ఎండి ఫయాజ్.**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 18:** నంద్యాల పట్టణంలోని రాజకీయాలు మరియు విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సాధించే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ఈనెల 14వ తేదీన నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కన ఉన్న ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను సందర్శించారు అనంతరం అక్కడ ఉన్నటువంటి ఉపాధ్యాయురాలతో అక్కడ ఉన్న మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి చేరవేయగా ఈరోజు 18 వ తేదీ నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న , ఎంఈ గుర్రప్ప వారి ఆధ్వర్యంలోని బృందం ఈరోజు పాఠశాలను సందర్శించడం జరిగింది అనంతరం అక్కడ నెలకొన్న సమస్యలను పరిశీలించి వాటిని త్వరితగతిన పై అధికారులకు తెలియజేసి పరిష్కరిస్తామని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కామిని మల్లికార్జున , గోవిందు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.!

**మైనారిటీ సంక్షేమ పథకాలపై మంత్రి ఫరూక్ సమీక్ష.**

**కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత కు అనుగుణంగా ముందుకు సాగాలి.**

**అధికారులకు దిశా నిర్దేశం చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.**



**ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబరు 18:** రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని అందుకు అనుగుణంగా అధికార యంత్రాంగం తమ శాఖల పరిధిలో సంక్షేమ ప్రణాళికలను ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అధికారులకు సూచించారు.మంగళవారం వెలగపూడి సచివాలయంలోని మూడవ బ్లాక్ లో మైనారిటీ మంత్రిత్వ శాఖ పేషీ కార్యాలయంలో మైనారిటీ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, మైనారిటీ సంక్షేమ శాఖ వివిధ విభాగాల ఉన్నతాధికారులతో మంత్రి ఫరూక్ సమీక్ష చేశారు.ఉర్దూ అకాడమీ,కేంద్ర పథకాల సమర్ధ వినియోగం, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, ఉపాధి రుణాలు పై తదితర అంశాలపై మంత్రి ఫరూక్ సుధీర్ఘ%శ%గా సమీక్ష చేశారు. మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి, వివిధ భవనాల నిర్మాణ పనుల పూర్తికి నిధుల వినియోగం, ప్రధాన మంత్రి విరాసత్ క సంవర్ధన్ ( పీఎం వికాస్ ), ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం ( పీఎంజేవీకే ), జాతీయ మైనారిటీల అభివృద్ధి ఆర్థిక సంస్థ ( ఎన్ ఎం డి ఎఫ్ సి ) పథకాల ద్వారా రాష్ట్రానికి వచ్చే నిధుల వినియోగం, హజ్ -2026 యాత్రకు తీసుకొనే ముందస్తు చర్యల ప్రణాళిక,వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, పురోభివృద్ధికి చర్యలు, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాల పంపిణీ, తదితర అంశాలపై మైనారిటీ సంక్షేమ శాఖ విభాగాలు ఏ విధంగా ముందుకు సాగుతున్నాయన్న విషయాలపై మంత్రి ఫరూక్ ఆరా తీశారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి యాకుబ్ భాష,వక్ఫ్ బోర్డు సీఈవో మహమ్మద్ అలీ, క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి ఏ.శేఖర్ లు తమ విభాగాల పరిధిలో అమలవుతున్న, తీసుకుంటున్న చర్యలను మంత్రికి వివరించారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ. రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న విషయానికి అనుగుణంగా మైనారిటీ అనుబంధ సంక్షేమ విభాగాలన్నీ పనిచేయాలని ఆదేశించారు. కేంద్ర మైనారిటీ పథకాలను కూడా సమర్ధవంతంగా వినియోగించుకునే%శ%దుకు సమన్వయంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. మైనార్టీల ఆర్థిక ఉన్నతి కోసం, స్వయం ఉపాధి కల్పన కోసం నైపుణ్య అభివృద్ధి శిక్షణతో పాటు, సరళీకృతమైన విధానాలతో రుణాలను బ్యాంకుల ద్వారా అందించడం, రాయితీకి సంబంధించిన అంశాలపై అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఫరూక్ అధికారులను ఆదేశించారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం అన్ని చర్యలను అమలు చేయడం జరుగుతుందని, అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవడంతోపాటు, ఉన్న ఆస్తులను ఏ విధంగా వినియోగించుకొని అభివృద్ధి, ఆదాయం సమకూరేలా తీసుకునే చర్యలపై మైనారిటీ సంక్షేమ, అనుబంధ విభాగాల అధికారులకు మైనారిటీ మంత్రి ఫరూక్ దిశా నిర్దేశం చేశారు. వచ్చేనెలలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా రాష్ట్రస్థాయి తో పాటు , జిల్లాల కేంద్రాల్లో హైటీ కార్యక్రమాలను క్రిస్మస్ కు ముందుగా నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి ఏ. శేఖర్ ను మంత్రి ఫరూక్ ఆదేశించారు.

# 21న హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలు.



**ఆంధ్ర ప్రగతి శిరివేళ్ళ నవంబర్ 18** మండల పరిధిలోని యర్రగుంట్ల జడ్పీహెచ్ హైస్కూల్ నందు ఈనెల 21వ తేదీన జూనియర్ బాయ్స్ ఇంటర్ డిస్టిక్ హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలో నిర్వహిస్తున్నట్టు జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ మహబూబ్ బాషా తెలిపారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎంపికైన క్రీడాకారులు పిడుగురాళ్లలో డిసెంబర్ 1,2 తేదీల%శ్రీ%లో నిర్వహించే ఆంధ్రప్రదేశ్ 39 వ సబ్ జూనియర్ బాలికలు, మరియు 47 వ జూనియర్ బాయ్స్ ఇంటర్ నిర్వహించే పోటీలలో పాల్గొంటారని జడ్పీహెచ్ ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ సురేష్ తెలిపారు. సెలక్షన్లో పాల్గొని క్రీడాకారులు 21 తేదీన ఆధార్ కార్డు ఉదయం 10 గంటలకు తీసుకొని రావాలని తెలిపారు. ఇతర వివరాల కొరకు 9502386297,8985291148 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# భారత్‌కు తలనొప్పిగా బంగ్లా పరిణామాలు !

**నవంబర్ 18 ఆంధ్ర ప్రగతి :**
ఏదేశాన్ని తిన్నగా బతకనీయకుండా ఆటలాడడం అమెరికాకు అలవాటుగా మారింది. అన్ని దేశాలపైనా ఆంక్షలు విధించడం, మోయలేని సుంకాలు విధించడం, బెదిరించడం పరిపాటిగా మారింది. తాజాగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తే, 500 శాతం పన్నులు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిం చారు. ప్రపంచ దేశాలన్నీ తన కనుసన్నల్లో ఉండాలన్న కోరిక అమెరికాలో బలంగా నాటుకుంటోంది. అందుకు అవసరమైన అన్ని కుయుక్తులు పన్నుతోంది. ఒక్కో దేశంలో వేలుపెడుతూ వాటిని కంట్రోల్ చేస్తోంది. ఇజ్రాయిల్‌ను అడ్డం పెట్టుకుని పాలస్తీనాపై దాడికి తెగించింది. ఇరాన్, ఖతార్‌లపైనా విరుచుకు పడింది. అలాంటి అవకాశం లేని చోట్ల రాజకీయంగా వేలుపెట్టి అక్కడున్న పాలకులను మార్చేస్తోంది. ఒక్క భారత్‌లోనే అది సాధ్యం కావడం లేదు. చైనాలో అస్సలు సాధ్యం కాదు. భారత్ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం కావడం, విభిన్న మతాలు, కులాల సమాహారం కావడంతో ఇక్కడ దాని పప్పులు ఉడకలేదు. ఇక్కడా రకరకాల ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇటీవలి వరుస ఆందోళనలు చూస్తుంటే సిఐఎ బాగా పని చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. మన పక్కనే ఉన్న బంగ్లాదేశ్‌లో హసీనా ప్రభుత్వాన్ని గద్దె దించడంలో పరోక్షంగా అమెరికా పాత్ర ఉంది. అలాగే పాక్‌ను మరోమారు దువ్వుతున్నారు. నేపాల్‌లో గొడవలు సృష్టించారు. భారత్‌ను దెబ్బతీసేందుకు చుట్టుపక్కల దేశాల్లో అలజడులు సృష్టిస్తున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై ఆంక్షలు విధించారు. వీసాల విషయంలో అనేక రకాల నిబంధలను పెట్టారు. బంగ్లాదేశ్‌నే తీసుకుంటే అక్కడా అలజడుల వెనక అమెరికా హస్తం ఉందని అంతర్జాతీయ నిపుణులు ఆరోపిస్తున్నారు. ఇతరదేశాల్లో వేలు పెట్టడం వల్ల తాము చాలా నష్టపోయామని అమెరికా ఇంటిలిజెన్స్ చీఫ్ తులసీగబ్బార్ ఆమధ్య అంగీకరించారు.

అయినా వెనకటి గుణమేల మారు అన్న చందంగా అమెరికా పరిస్థితి ఉంది. బంగాదేశ్‌లనే తీసుకుంటే అక్కడ హసీనాను గద్దె దించడం, యూనస్‌ను గద్దెనెక్కించడం చకచకా జరిగి పోయాయి. ఇప్పుడు హసీనాకు ఉరిశిక్షను కూడా విధించారు. దాదాపు రెండు దశాబ్దాల క్రితం రసాయన ఆయుధాల పేరుతో ఇరాక్‌పై దాడిచేసి అక్కడ సద్దాం హుస్సేన్ ప్రభుత్వాన్ని అమెరికా గద్దె దింపింది. అలాగే సద్దాంను విచారణ పేరుతో బంధించి ఉరితీసే వరకు నిద్రపోలేదు. సరిగ్గా ఇప్పుడు బంగ్లాదేశ్‌లో జరుగుతున్న తీరు కూడా ఇరాక్‌ను పోలివుంది. హసీనా భారత్‌కు అనుకూలంగా ఉండడాన్ని అమెరికా జీర్ణించుకోవడం లేదని అర్థం అవుతోంది. అందుకే ఆమెను పదవీచ్యుతురాలిని చేశాక భారత్‌లో ఆశ్రయం పొందారు. ఇప్పుడు బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా మరణశిక్షకు అర్హురాలని అక్కడి ట్రిబ్యునల్ నిర్ణయించింది. ముగ్గురు సభ్యుల ఈ ట్రిబ్యునల్ హసీనా ఎన్నో దుర్మార్గాలకు పాల్పడిందని ఏకరువు పెట్టింది. తనకు వ్యతిరేకంగా నిరసన చేస్తున్నవారిని కాల్చిపారేయమని ఆమె ఆదేశించారని, డ్రోన్లు, హెలికాప్టర్లు ఉపయోగించి మరీ నిరసనకారులపై మారణాయుధాలతో విరుచుకుపడమని భద్రతాబలగాలను ఒత్తిడిచేశారని న్యాయమూర్తులు తేల్చారు. అధికారంలో కొనసాగడానికి అత్యంత అమానుషంగా ప్రవర్తించా రంటూ, తీవ్రంగా





గాయపడిన నిరసనకారులను సకాలంలో ఆస్పత్రికి తరలించడానికి కూడా భద్రతాదళాలు నిరాకరించాయని న్యాయమూర్తులు ప్రకటించారు. తీర్పు ఇవ్వడంలో జాప్యం జరిగినందుకు క్షమించమని కూడా ఒక న్యాయమూర్తి అన్నారు. తీర్పు వెలువడగానే, యూనిస్ ప్రభుత్వం హసీనాను తమకు అప్పగించమని డిమాండ్ చేయడం చూస్తూనే ఉన్నాం. ట్రిబ్యునల్ తీర్పు ఎలా రాబోతున్నదో ఊహకు అందనిదేమీ కాదు. సరిగ్గా యాభైయేళ్ళక్రితం జరిగిన సైనిక కుట్రలో తండ్రి, తల్లి, ముగ్గురు సోదరులను కోల్పోయి, ఆరేళ్ళపాటు భారత్‌లో ఇందిర నీడన తలదాచుకొని, తిరిగి స్వదేశంలో కాలూని అధికారాన్ని చేజిక్కించుకున్న హసీనా గతం ఇప్పుడు అందరికీ గుర్తుకువస్తోంది. జియావుర్ రహ్మాన్ భార్య ఖలీదాజియామీద అలుపెరగని, సాహసోపేత పోరాటాలు చేశారు. ఇద్దరు బేగంల మధ్య సాగిన ఆధిపత్య పోరాటంలో ముజబూర్ రహ్మాన్ కుమార్తె పైచేయి సాధించారు. ఖలీదా సహా బీఎన్పీ అధినాయకుల నిర్బంధాలు, ఆ పార్టీకి అండగా ఉన్న జమాతే వంటే ఇస్లామిక్ ఛాందసశక్తులను అధికారికంగానూ, అనధికారికగానూ హసీనా చీల్చిచెండాడారు.

హసీనా పాలనలో బంగ్లాదేశ్ వేగంగా వృద్ధిచెందింది. మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు పూర్తయ్యాయి, పేదరిక నిర్మూలనలోనూ మంచిపేరు తెచ్చుకుంది. తనకు వ్యతిరేకంగా సాగిన విద్యార్థి ఉద్యమంపట్ల హసీనా నిర్దయగా వ్యవహరించారన్నదీ వాస్తవమే. ఆ తరువాత ఆమె దిగివచ్చినా, అప్పటికే పరిస్థితి చేజారింది. రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమం తన లక్ష్యాన్ని సాధించు కున్న తరువాత నిజానికి చల్లారినా, స్వల్పకాలంలోనే తిరిగి రాజుకోవడం వెనుక జమాత్ ఇస్లామీ, బీఎన్పీ ఉండటంతో ఆమె కఠినంగా వ్యవహరించాల్సి వచ్చిందని అంటారు. పాకిస్థాన్ ఒత్తిడి కారణంగా అమెరికా, దాని మిత్రదేశాలు కొన్ని ఆమెకు పూర్తి వ్యతిరేకంగా వ్యహరించాయి. ఆమె ఢిల్లీ పారిపోయి వచ్చిన తరువాత, బంగ్లాదేశ్‌లో అప్పటినుంచి ఇప్పటివరకూ సాగిన పరిణామాలన్నీ ఆమె పట్ల ఏయే శక్తులు ఏ లక్ష్యాల సాధనకోసం కత్తికట్టాయో తెలియచెబుతాయి. గృహనిర్బంధంలో ఉన్న ఖలీదా విదేశీ చికిత్సతో ఎన్నికలకు సిద్ధపడటం, వేలాదిమంది జమాత్ యోధులు జైళ్ళ నుంచి బయటకు రావడం, ముజబూర్ రహ్మాన్ విగ్రహాలను మాత్రమే కాదు, ఆయన ఆధ్వర్యంలో సాగిన విముక్తి పోరాటాన్ని సైతం చరిత్ర నుంచి చెరిపేసి, అప్పట్లో ఊచకోతకోసిన పాకిస్థాన్‌ను ఘనంగా ఊరేగించడం చూస్తూనే ఉన్నాం. ఓ రకంగా పాకిస్థాన్ ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిది. ఇలా భారత్‌కు వ్యతిరేకంగా పాక్‌ను, బంగ్లాదేశ్‌ను ఎగదోయడం వెనక ఎవరున్నారన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటికే పలుమార్లు ఆమె అప్పగిం చాలని యూనిస్ ప్రభుత్వం కోరుతూ వచ్చింది. ఇప్పుడు ఉరిశిక్ష విధించారు. కనుక భారత్ మీద ఒత్తిడి పెంచేందుకు ఇప్పుడు మరో ఆయుధం చేతికి అందివచ్చింది. ఇదంతా పెద్దన్న ఆడిస్తున్న నాటకమని తెలుసుకోవడానికి పెద్దగా తెలివి తేటలు అక్కర్లేదు.

# లక్ష బిల్వర్చన లో పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 18:** కార్తీక మాసం సందర్భంగా నంద్యాల శ్రీ బ్రహ్మానందీశ్వర స్వామి దేవస్థానం, నంద్యాల మహానందిశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.? ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం, అక్కడకు విచ్చేసినటువంటి భక్తులకు మరియు మాలధారణ



స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ?6 వ వార్డు టిడిపి ఇంచార్జి పల్లె వెంకటసుబ్బయ్య, డైరెక్టర్ ఉప్పరి



సురేష్ కుమార్ , 8 వ వార్డ్ టీడీపీ ఇంచార్జి సుబ్రి, 4 వార్డ్ టీడీపీ ఇంచార్జి మజీద్, బుగ్గ రాముడు, డాక్టర్ గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌ను ధృవీకరించిన లడ్డా

## హిడ్మా సహా ఆరుగురు మృతి చెందారని వెల్లడి

## డెడ్‌బాడీలను పోస్ట్‌మార్టమ్ కోసం రంపచోడవరం తరలింపు

రంపచోడవరం, **ఆంధ్ర ప్రగతి**



అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారని ఏపీ ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్‌చంద్ర లడ్డా తెలిపారు. మంగళవారం ఉదయం 6-7 గంటల మధ్య భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయని చెప్పారు. ఎన్‌కౌంటర్ వివరాలను అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్‌తో కలిసి ఆయన వెల్లడించారు. గత రెండు రోజులుగా ఇంటెలిజెన్స్ సమాచారంతో గాలింపు చర్యలను విస్తృతంగా చేపట్టామని మహేశ్‌చంద్ర లడ్డా తెలిపారు. కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోందని చెప్పారు. మావోయిస్టుల నుంచి వివిధ రకాలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు.మరోవైపు కృష్ణా జిల్లాతో పాటు విజయవాడ, కాకినాడలో మొత్తం 31 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఏడీజీ మహేశ్ చంద్ర లడ్డా తెలిపారు. వీరిలో 9 మంది కేంద్ర కమిటీ సభ్యులు ఉన్నారని వివరించారు. ఎన్÷–కౌంటర్ ప్రాంతంలో మరో ఐదుగురు మావోయిస్టులు అక్కడి నుంచి తప్పించు కున్నారని చెప్పారు. ఇటీవల మావోయిస్టులకు సహకరిస్తున్న 31 మందిని అదుపులోకి తీసుకున్నామని, ఇంకా మరో 26 మందిని అదుపులోకి తీసుకోవాల్సి ఉందని అడిషనల్ డీజీ తెలిపారు. మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టులు ఛత్తీస్‌ఘడ్‌కు చెందినవారని గుర్తించామని, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందిస్తున్నామని వెల్లడించారు.

# ఇది అక్రమ అరెస్ట్

## వైసీపీ నేత కారుమూరి వెంకటరెడ్డి అరెస్ట్.. అంబటి రాంబాబు ఫైర్

**నవంబర్ 18ఆంధ్ర ప్రగతి**




వైసీపీ అధికార ప్రతినిధి కారుమూరి వెంకటరెడ్డిని ఆంధ్రప్రదేశ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఉదయం హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లిన తాడిపత్రి పోలీసులు, ఆయన్ను అదుపులోకి తీసుకుని ఏపీకి తరలించారు. మరోవైపు, ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అరెస్ట్ చేశారని వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసుల తీరుపై ఆయన భార్య ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అరెస్ట్‌పై వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వం, పోలీసుల వైఖరిపై ఆయన మండిపడ్డారు. వెంకటరెడ్డిని ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. “ఆయనను తాడిపత్రికి తీసుకెళ్లారని తెలిసింది. కానీ అరెస్ట్‌కు గల కారణాలను పోలీసులు వెల్లడించకపోవడం దారుణం. కేవలం కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఈ అరెస్ట్ జరిగింది” అని అంబటి విమర్శించారు.వెంకటరెడ్డి వ్యాఖ్యల్లో నిజం ఉందో లేదో ప్రభుత్వం పరిశీలించాలి కానీ, ఇలా అరెస్ట్ చేయడం భయంకరమైన ధోరణి అని అంబటి అన్నారు. టీటీడీ పరకామణి చోరీ కేసు విచారణకు వెళుతూ మరణించిన సీఐ సతీశ్ కుమార్ ఘటనపై మాట్లాడితే అరెస్ట్ చేస్తారా? అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు, లోకేశ్ ఆదేశిస్తేనే పోలీసులు అరెస్టులు చేస్తున్నారా? అని నిలదీశారు. కొందరు పోలీసు అధికారుల తీరు మారకపోవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని వ్యాఖ్యానించారు. వెంకటరెడ్డిని ఎందుకు అరెస్ట్ చేశారో, ఎప్పుడు కోర్టులో హాజరుపరుస్తారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

# కొత్తూరు సుబ్బరాయునిలో కార్తీక మాసం

# చివరి మంగళవారం రోజున విశేష పూజలు..!

-దాతలు సహకారంతో వేలాదిమంది భక్తులకు ప్రసాదం పంపిణీ.

-ఆలయ ఈవో యం.రామక్రిష్ణ. -ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ.







**ఆంధ్ర ప్రగతి పాణ్యం. ఎస్.కొత్తూరు. నవంబర్ 18:** పాణ్యం మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో కార్తీక మాసం చివరి నాలుగవ మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ, కంపమల్ల నారాయణ శర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తంలో స్వామివారికి గందం అభిషేక పూజలు, మహా రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మరియు ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ సర్వ మంగళకర మాసమైన కార్తీక మాసమును పురస్కరించుకుని కొత్తూరు సుబ్బరాయునిలో ఉదయం నుంచి భక్తులు మరియు అయ్యప్ప, శివ స్వాములు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్తీక మాసం చివరి మంగళవారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన వేలాదిమంది స్వామివారి భక్తులకు దాతల సహకారంతో ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రభ
తెలుగు దినపత్రిక
బుధవారం 19 నవంబర్ 2025



# పాకిస్తాన్ సంచలన విజయం

రైజింగ్ స్టార్ ఆసియా కప్ 2025లో భాగంగా పాకిస్తాన్ షాహీన్స్, యూఏఈ జట్ల మధ్య జరిగిన 9వ మ్యాచ్‌లో పాకిస్తాన్ సంచలన విజయం నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ బౌలర్లు చూపించిన ఆధిపత్యం మామూలుగా లేదు. యూఏఈ జట్టును తక్కువ స్కోరుకే కట్టడి చేయడంతో పాటు, పాకిస్తాన్ బ్యాటర్లు కేవలం 32 బంతుల్లోనే లక్ష్యాన్ని ఛేదించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన యూఏఈ జట్టు బ్యాటింగ్ ఎంచుకోవడం పూర్తిగా తప్పుగా నిరూపించబడింది. పాకిస్తాన్ బౌలర్లు తొలి ఓవర్ నుంచే వికెట్లు తీయడం మొదలుపెట్టారు. యూఏఈ బ్యాటర్లు ఎవరూ క్రీజులో నిలవలేకపోయారు. దీంతో యూఏఈ జట్టు కేవలం 18 ఓవర్లలోనే 59 పరుగులు చేసి ఆలౌట్ అయింది. యూఏఈ తరఫున సయ్యద్ హైదర్ 19 బంతుల్లో 20 పరుగులు చేయగా, మహమ్మద్ ఫరాజుద్దీన్ 12 పరుగులు మాత్రమే చేయగలిగాడు. మిగిలిన బ్యాటర్లు ఎవరూ రెండంకెల స్కోరు కూడా దాటలేకపోయారు. పాకిస్తాన్ బౌలర్లలో సూఫియాన్ ముకీమ్ అద్భుతంగా రాణించాడు. సూఫియాన్ ముకీమ్ 4 ఓవర్లు బౌలింగ్ చేసి కేవలం 12 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. అహ్మద్ డానియాల్ 3 ఓవర్లలో 7 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీశాడు. మాజ్ సదాకత్ కూడా 2 వికెట్లు తీశాడు. వీరే కాకుండా, షాహిద్ అజీజ్, అరఫాత్ మిన్హాస్, ముహమ్మద్ షాజాద్ తలో ఒక వికెట్ తీసుకున్నారు. పాకిస్తాన్ జట్టుకు 60 పరుగుల సులువు లక్ష్యం లభించింది. ఈ లక్ష్యాన్ని పాకిస్తాన్ కేవలం 5.2 ఓవర్లలోనే, ఒక వికెట్ కోల్పోయి ఛేదించి వేసింది. అంటే, లక్ష్యాన్ని చేరుకోవడానికి వారికి కేవలం 32 బంతులు మాత్రమే అవసరమయ్యాయి. పాకిస్తాన్ బ్యాట్స్‌మెన్ మాజ్ సదాకత్ 15 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 37 పరుగులు చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి నాటౌట్‌గా నిలిచాడు. మరో బ్యాటర్ గాజీ ఘోరీ 12 బంతుల్లో 16 పరుగులు చేసి అజేయంగా వెనుదిరిగాడు. ఈ అద్భుతమైన విజయంతో పాకిస్తాన్ షాహీన్స్ గ్రూప్ బిలో తమ ఆధిపత్యాన్ని కొనసాగించింది. ఈ టోర్నమెంట్‌లో పాకిస్తాన్ ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిచింది. అంతకుముందు భారత్ మరియు ఒమన్ జట్లను కూడా పాకిస్తాన్ ఓడించింది.

# బవుమా అరుదైన రికార్డు..



సొంతగడ్డ స్పిన్ పిచ్ మనకు అడ్డా! అలాంటి చోట, 124 పరుగుల టార్గెట్‌ను ఛేదించలేక టీమ్ఇండియా కుప్పకూలడం ఫ్యాన్స్‌కు పెద్ద షాక్. 15 ఏళ్ల తర్వాత మన గడ్డపై సౌతాఫ్రికా టెస్ట్ గెలిచి చరిత్ర సృష్టించింది. అయితే, ఈ ఓటమి కంటే ఎక్కువగా ఇప్పుడు సౌతాఫ్రికా కెప్టెన్ గురించే పెద్ద చర్చ నడుస్తోంది. అతను కెప్టెన్ అయినప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా ఓడిపోలేదు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో కూడా గెలిచాడు. సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా ఒక అరుదైన రికార్డును కొనసాగిస్తున్నాడు. అతను టెస్ట్ కెప్టెన్ అయినప్పటి నుంచి ఇప్పటి వరకు సౌతాఫ్రికా ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. బవుమా మొత్తం 11 టెస్టులకు నాయకత్వం వహించగా, అందులో 10 మ్యాచ్‌లలో సౌతాఫ్రికా గెలిచింది, మరో మ్యాచ్ డ్రాగా ముగిసింది. అతని కెప్టెన్సీలోనే ఆస్ట్రేలియాపై డబ్ల్యూటీసీ ఫైనల్ కూడా గెలిచారు. ఇప్పుడు టీమ్ఇండియా లాంటి బలమైన జట్టును సొంత గడ్డపై ఓడించి, తన అజేయమైన రికార్డును కొనసాగించడం విశేషం. ఈ మ్యాచ్ ఓటమికి పూర్తిగా భారత బ్యాటర్లదే బాధ్యత. 124 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన టీమ్ఇండియా, కేవలం 93 పరుగులకే కుప్పకూలింది. 30 పరుగుల తేడాతో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. మన టాప్ ఆర్డర్ పూర్తిగా ఫెయిల్ అయింది. యశస్వి జైస్వాల్ (0), కేఎల్ రాహుల్ (1), కెప్టెన్ రిషభ్ పంత్ (2), ధ్రువ్ జురెల్ (13) దారుణంగా విఫలమయ్యారు. చివర్లో వాషింగ్టన్ సుందర్ (31), రవీంద్ర జడేజా (18), అక్షర్ పటేల్ (26) కాసేపు పోరాడినా, అది విజయానికి సరిపోలేదు. స్పిన్ పిచ్‌పై సౌతాఫ్రికా స్పిన్నర్లు చెలరేగిపోయారు. ఈ పిచ్‌ను ఇండియా స్పిన్నర్లు (జడేజా, అక్షర్, కుల్దీప్) కోసం తయారుచేశారు. కానీ, మన స్పిన్నర్ల కంటే సౌతాఫ్రికా స్పిన్నర్ సైమన్ హార్మర్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఈ మ్యాచ్‌లో మొత్తం 8 వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. మరోవైపు కేశవ్ మహారాజ్ కూడా కీలక వికెట్లు తీశాడు. మన బ్యాటర్లు సొంత పిచ్‌పైనే స్పిన్‌ను ఆడలేక చేతులెత్తేయడం విమర్శలకు తావిస్తోంది. 15 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత సౌతాఫ్రికా మన గడ్డపై టెస్ట్ మ్యాచ్ గెలవడం ఇదే తొలిసారి. ఓటమి తర్వాత కెప్టెన్ రిషభ్ పంత్ మాట్లాడుతూ, "మేము ఈ లక్ష్యాన్ని ఛేదించాల్సింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో ఒత్తిడి పెరిగిపోయింది" అని ఒప్పుకున్నాడు. అయితే, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మాత్రం పిచ్‌ను వెనకేసుకొచ్చాడు. "ఇది ఆడలేని వికెట్ ఏమీ కాదు. మాకు కచ్చితంగా ఇలాంటి వికెట్లే కావాలి. క్యూరేటర్ మాకు పూర్తి సపోర్ట్ ఇచ్చాడు" అని అన్నాడు. అంటే, మనకు కావాలని స్పిన్ పిచ్ తయారు చేయించుకుని, మనమే అందులో ఫెయిల్ అయ్యామని గంభీర్ పరోక్షంగా ఒప్పుకున్నాడు. ఇది గత 6 హోమ్ టెస్టుల్లో ఇండియాకు 4వ ఓటమి కావడం గమనార్హం. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా గెలిచిందంటే, దానికి కెప్టెన్ బవుమా బ్యాటింగ్ కూడా ఒక కారణం. రెండో రోజు ఆట ముగిసేసరికి సౌతాఫ్రికా 93/7తో, కేవలం 63 పరుగుల ఆధిక్యంలో ఉంది. మూడో రోజు ఇండియా త్వరగా వికెట్లు తీస్తుందనుకుంటే, కెప్టెన్ బవుమా (55 నాటౌట్) అడ్డుగోడలా నిలబడ్డాడు. కార్బిన్ బాష్ (25)తో కలిసి 44 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. ఆ ఆధిక్యమే చివరికి మ్యాచ్‌ను మలుపు తిప్పింది. ఆసీస్‌ను డబ్ల్యూటీసీ ఫైనల్‌లో ఓడించి, ఇప్పుడు ఇండియాను సొంతగడ్డపై ఓడించి, బవుమా తన కెప్టెన్సీకి తిరుగులేదని నిరూపించుకున్నాడు.

# బాబర్ పై కొరడా ఝుళిపించిన ఐసీసీ



పాకిస్తాన్ మాజీ కెప్టెన్, స్టార్ బ్యాట్స్‌మెన్ బాబర్ అజామ్ పై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ చర్య తీసుకుంది. ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్ లోని లెవల్ 1 నిబంధనను ఉల్లంఘించినందుకు గాను, బాబర్ అజామ్‌పై అతని మ్యాచ్ ఫీజులో 10 శాతం జరిమానా విధించారు. ఈ సంఘటన శ్రీలంకతో జరిగిన మూడో వన్డే మ్యాచ్‌లో జరిగింది. ఆటగాళ్ల క్రమశిక్షణ విషయంలో ఐసీసీ ఎంత కఠినంగా ఉంటుందో ఈ సంఘటన మరోసారి నిరూపించింది. రావల్పిండిలో నవంబర్ 16న జరిగిన పాకిస్తాన్ %జం% శ్రీలంక మూడో వన్డే మ్యాచ్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది. పాకిస్తాన్ బ్యాటింగ్ చేస్తున్న 21వఓవర్‌లో, బాబర్ అజామ్ అవుట్ అయిన తర్వాత క్రీజ్ వదిలి వెళ్లే ముందు తన బ్యాట్‌తో స్టంప్స్‌ను కొట్టాడు (లేదా బంతిని స్టంప్స్‌పై కొట్టాడు). ఈ చర్యను ఐసీసీ ఆచార నియమావళిలోని ఆర్టికల్ 2.2 ఉల్లంఘనగా పరిగణించారు. ఈ ఆర్టికల్ అంతర్జాతీయ మ్యాచ్‌ల సమయంలో క్రికెట్ పరికరాలు, మైదాన పరికరాలు లేదా ఫిట్టింగ్‌లను దుర్వినియోగం చేయకుండా ఉండాలని చెబుతుంది. జరిమానాతో పాటు బాబర్ అజామ్ క్రమశిక్షణ రికార్డులో ఒక డీమెరిట్ పాయింట్ కూడా యాడ్ చేశారు. గత 24 నెలల కాలంలో బాబర్ అజామ్‌కు ఇది మొదటి తప్పిదం. మైదానంలో ఉన్న అంపైర్లు, థర్డ్ అంపైర్, ఫోర్త్ అంపైర్ ఈ ఆరోపణలను నమోదు చేశారు. ఆ తర్వాత ఐసీసీ ఇంటర్నేషనల్ ప్యానెల్ ఆఫ్ మ్యాచ్ రిఫరీ అయిన అలీ నఖ్వీ జరిమానాను ప్రతిపాదించారు. బాబర్ అజామ్ తన తప్పును అంగీకరించడంతో, ఎలాంటి అధికారిక విచారణ అవసరం లేకుండానే జరిమానాను ఆమోదించారు. ఈ మూడో వన్డే మ్యాచ్‌లో పాకిస్తాన్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. శ్రీలంక జట్టు 45.2 ఓవర్లలో కేవలం 211 పరుగులకే ఆలౌట్ అయింది. సదీరా సమరవిక్రమ 48 పరుగులు చేశాడు. పాకిస్తాన్ బౌలర్లలో మహమ్మద్ వసీం జూనియర్ 3 వికెట్లు తీశాడు. పాకిస్తాన్ 44.4 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించి గెలిచింది. పాకిస్తాన్ తరఫున ఫఖర్ జమాన్ 55 పరుగులు, మహమ్మద్ రిజ్వాన్ 61 పరుగులు, హుస్సేన్ తలత్ అజేయంగా 42 పరుగులు చేశారు. శ్రీలంక బౌలర్ జెఫ్రీ వాండర్సే 3 వికెట్లు పడగొట్టాడు.

# రెండో టెస్ట్ కోసం ప్యాడ్‌ను తీసేసి ప్రాక్టీస్!



సౌతాఫ్రికాతో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్‌లో టీమ్ ఇండియా 30 పరుగుల తేడాతో ఓడిపోయిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో భారత బ్యాట్స్‌మెన్లు సౌతాఫ్రికా స్పిన్నర్ల బౌలింగ్‌లో పరుగులు తీయడానికి చాలా కష్టపడ్డారు. ఈ సమస్యను అధిగమించేందుకు భారత జట్టు ఇప్పుడు వినూత్నంగా, చాలా సాహసోపేతమైన ప్రాక్టీస్ విధానాన్ని మొదలుపెట్టింది. ఈ స్పెషల్ ట్రైనింగులో ఆటగాళ్లకు గాయాలయ్యే ప్రమాదం ఉన్నా, దాన్ని లెక్కచేయకుండా బ్యాటర్లు ముమ్మరంగా సాధన చేస్తున్నారు. గువహతిలో నవంబర్ 22 నుంచి జరగబోయే రెండో టెస్టుకు ముందు టీమ్ ఇండియా అనుసరిస్తున్న ఈ గంభీరమైన ప్లాన్ వివరాలు చూద్దాం. కోల్‌కతాలో జరిగిన మొదటి టెస్టులో వైఫల్యం తర్వాత, భారత బ్యాటర్లు ప్రత్యేకంగా స్పిన్నర్లను ఎదుర్కోవడానికి ఒక వినూత్న వ్యూహాన్ని అనుసరించారు. బ్యాట్స్‌మెన్‌లు ఒక ప్యాడ్‌ను తీసేసి (ముందు కాలుకు ఉండే ప్యాడ్) సుమారు మూడు గంటల పాటు స్పిన్నర్ల బౌలింగ్‌ను ఎదుర్కొని ప్రాక్టీస్ చేశారు. ముందు కాలుకు ప్యాడ్ లేకుండా బ్యాటింగ్ చేయడం అంటే, బంతి కాలికి లేదా ఇతర భాగాలకు తగిలితే గాయమయ్యే ప్రమాదం ఉంటుంది. ఇది ఒక పాత పద్ధతి. దీని ద్వారా బ్యాట్స్‌మెన్‌లు బంతిని కేవలం తమ ముందు ప్యాడ్‌తో అడ్డుకోవడానికి ప్రయత్నించకుండా, బ్యాట్‌ను మాత్రమే ఉపయోగించి ఆడటానికి అలవాటు పడతారు. భారత లెఫ్ట్ హ్యాండర్లలో బ్యాక్ ఫుట్‌పైకి వెళ్లి ఆడే ధోరణి ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రాక్టీస్ వారికి స్పిన్నర్ల బౌలింగ్‌ను ముందుకు వచ్చి ఆడటానికి, ప్యాడ్‌ను కాకుండా బ్యాట్‌ను ఎక్కువగా ఉపయోగించడానికి సహాయపడుతుంది. సోమవారం జరిగిన ఐచ్ఛిక ప్రాక్టీస్ సెషన్‌కు సీనియర్ సభ్యుల్లో రవీంద్ర జడేజా సహా కేవలం ఆరుగురు ఆటగాళ్లు మాత్రమే హాజరయ్యారు. లెఫ్ట్ హ్యాండర్ సాయి సుదర్శన్ ముందు కాలుకు ప్యాడ్ లేకుండా దాదాపు మూడు గంటల పాటు సాధన చేశాడు. భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మెడ గాయం కారణంగా రెండో టెస్ట్‌కు దూరమయ్యే అవకాశం ఉండటంతో, సుదర్శన్ అతని స్థానాన్ని భర్తీ చేసే ఛాన్స్ ఉంది. మొదటి టెస్ట్‌లో స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్‌గా ఆడి, ఆశించిన స్థాయిలో రాణించని ధ్రువ్ జురెల్ కూడా సుదర్శన్ లాగే ఒక ప్యాడ్ తీసి ప్రాక్టీస్ చేశాడు. గువహతి టెస్ట్‌లో కూడా టీమ్ మేనేజ్‌మెంట్ అతన్ని అదే పాత్రలో కొనసాగించే అవకాశం ఉంది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, బ్యాటింగ్ కోచ్ సీతాంశు కోటక్ దగ్గరుండి సుదర్శన్ ప్రాక్టీస్‌ను పర్యవేక్షించారు. బ్రేక్ సమయంలో గంభీర్ వారిద్దరితో ఎక్కువ సమయం మాట్లాడటం కనిపించింది. స్పిన్నర్లకు వ్యతిరేకంగా ధైర్యంగా ఆడినప్పటికీ, ఈ ఇద్దరు బ్యాటర్లు పేస్ బౌలర్లను ఎదుర్కోవడంలో మాత్రం కొద్దిగా ఇబ్బంది పడ్డారు. పేస్ బౌలర్ల ముందు సుదర్శన్, జురెల్ అప్పుడప్పుడు ఇబ్బంది పడ్డారు. నెట్ బౌలర్ల స్వింగ్ బంతులకు కూడా వారి బ్యాట్‌కు ఎడ్జ్ తగలడం గమనించవచ్చు. గిల్ రెండో టెస్ట్ ఆడటం దాదాపు అసాధ్యం కావడంతో, యువ ఆల్‌రౌండర్ నితీష్ రెడ్డిని సౌత్ ఆఫ్రికా ఎ తో జరుగుతున్న ఇండియా ఎ సిరీస్ నుంచి వెనక్కి పిలిపించి, కోల్‌కతాకు తీసుకువచ్చారు. అయితే, అతను ఈ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనలేదు.

# టెస్ట్ క్రికెట్‌ను ఖూనీ చేస్తున్నారు

**• మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్**



కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్ట్‌లో టీమిండియా ఎదుర్కొన్న పరాజయంపై మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేవలం 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించలేక టీమిండియా 93 పరుగులకే కుప్పకూలడంపై ఆయన ఘాటుగా స్పందించారు. ఇలాంటి ర్యాంక్ టర్నర్లను తయారు చేస్తూ టెస్ట్ క్రికెట్‌ను పూర్తిగా నాశనం చేస్తున్నారని జట్టు యాజమాన్యంపై మండిపడ్డారు. దక్షిణాఫ్రికాతో తొలి టెస్ట్ ఓటమి అనంతరం తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన హర్భజన్ సింగ్.. "టెస్ట్ క్రికెట్‌కు %=ఖ్రా% (రెస్ట్ ఇన్ పీస్). వారు ఈ ఫార్మాట్‌ను పూర్తిగా నాశనం చేశారు. కొన్నేళ్లుగా ఇలాంటి పిచ్‌లు తయారు చేస్తున్నారు. జట్టు గెలుస్తోంది కాబట్టి ఎవరూ దీని గురించి మాట్లాడటం లేదు. కానీ ఇది సరైన పద్ధతి కాదు" అని ఆరోపించారు. దక్షిణాఫ్రికాతో తొలి టెస్ట్ ఓటమి అనంతరం తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన హర్భజన్ సింగ్.. "టెస్ట్ క్రికెట్‌కు %=ఖ్రా% (రెస్ట్ ఇన్ పీస్). వారు ఈ ఫార్మాట్‌ను పూర్తిగా నాశనం చేశారు. కొన్నేళ్లుగా ఇలాంటి పిచ్‌లు తయారు చేస్తున్నారు. జట్టు గెలుస్తోంది కాబట్టి ఎవరూ దీని గురించి మాట్లాడటం లేదు. కానీ ఇది సరైన పద్ధతి కాదు" అని ఆరోపించారు. ఇలాంటి పిచ్‌లపై ఆడటం వల్ల ఆటగాళ్లు ఏ మాత్రం ఎదగరని హర్భజన్ అభిప్రాయపడ్డారు. మీరు గానుగెద్దులా ఒకేచోట తిరుగుతున్నారే తప్ప ముందుకు వెళ్లడం లేదని భజ్జీ మండిపడ్డారు. బ్యాటర్లకు పరుగులు ఎలా చేయాలో కూడా తెలియని విధంగా పిచ్‌లను తయారుచేస్తున్నారని అన్నారు. నైపుణ్యంతో కాకుండా పిచ్ వల్లే వికెట్లు పడుతుంటే.. సమర్థుడైన బౌలర్‌కు, బ్యాటర్‌కు తేడా ఏముంటుందని ఆయన ప్రశ్నించారు. తొలి టెస్టులో రెండో రోజే 15 వికెట్లు పడటం, మూడో రోజు రెండు సెషన్లలోపే మ్యాచ్ ముగియడంతో పిచ్‌పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తాయి.

# గంభీర్ వల్లే టీమిండియాకు ఓటమి

**• టీమిండియా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్**

సౌతాఫ్రికాతో తొలి టెస్ట్‌లో టీమిండియాకు ఎదురైన ఓటమి నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గంభీర్ అనాలోచిత నిర్ణయాల కారణంగానే టీమిండియా విజయాలు అందుకోలేకపోతుందని అభిమానులతో పాటు మాజీ క్రికెటర్లు మండిపడుతున్నారు. సోషల్ మీడియా వేదికగా గంభీర్‌పై విమర్శలు గుప్పిస్తున్నారు. తాజాగా ఈ జాబితాలోకి టీమిండియా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ చేరాడు. నేరుగా గంభీర్‌పై విమర్శలు చేయకపోయినా.. టీమిండియా మేనేజ్‌మెంట్ కారణంగానే ఘోర పరాజయాలను ఎదుర్కొంటుందని అభిప్రాయపడ్డాడు. ముఖ్యంగా జట్టు వాతావరణం దెబ్బతిన్నదని, టీమ్‌లో ఒక్క ప్లేయర్ కూడా స్వేచ్ఛగా ఆడలేకపోతున్నారని ఆరోపించాడు. జట్టులో పదే పదే మార్పులు చేయడంతో ఆటగాళ్ల ఆత్మవిశ్వాసం సన్నగిల్లుతుందని తెలిపాడు. ఏ ఒక్క ప్లేయర్‌కు కూడా టీమ్ మేనేజ్‌మెంట్ నుంచి మద్దతు లభించడం లేదన్నాడు.'జట్టులో ఎవరు ఆడినా.. వారికి టీమ్ మేనేజ్‌మెంట్ మద్దతు ఉందనే భావనలో లేరు. ఒక్కరు కూడా ఆటగాళ్లను వెనకేసుకొని రావడం లేదు. జట్టులో ప్రతీ ఒక్కరు భయంతో ఉన్నారు. జట్టులో చోటు ఉంటుందో లేదోనని భయంతోనే ఆడుతున్నారు. ఒక్కరు కూడా స్వేచ్ఛగా ఆడటం లేదు. సర్ఫరాజ్ ఖాన్ సెంచరీ చేసిన తర్వాత కూడా జట్టులో అతని చోటు ఖరారు కాలేదు. సెంచరీ తర్వాత అతను తిరిగి జట్టులోకి కూడా రాలేకపోయాడు. సాయి సుదర్శన్ 87 పరుగులు చేశాడు. అతను కూడా తదుపరి మ్యాచ్ ఆడలేదు. జట్టు అంతా గందరగోళంలో ఉంది.'అని తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మహమ్మద్ కైఫ్ చెప్పుకొచ్చాడు. ఆటగాళ్లకు వరుసగా అవకాశాలు ఇచ్చి, వెన్ను తట్టి ప్రోత్సహించాలని కైఫ్ సూచించాడు. అప్పుడే ఆటగాళ్లు ఎలాంటి బెరుకు లేకుండా స్వేచ్ఛగా ఆడగలరని అభిప్రాయపడ్డాడు. ఇలా చేస్తేనే టీమిండియాకు ఆశించిన ఫలితాలు దక్కుతాయని చెప్పాడు. కోల్‌కతా వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో టీమిండియా 30 పరుగుల తేడాతో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. 124 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా ఛేదించలేకపోయింది. పూర్తిగా బౌలింగ్‌కు అనుకూలంగా ఉన్న పిచ్‌ను సిద్ధం చేయడంతో భారత బ్యాటర్లు తడబడ్డారు. ఈ తరహా పిచ్‌ను తానే తయారు చేయించానని గంభీర్ అంగీకరించాడు. దాంతో అతనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



## 'వారణాసి' టైటిల్‌పై వివాదం..
# ఫిలిం ఛాంబర్‌లో ఫిర్యాదు

దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో వస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం టైటిల్‌పై వివాదం చెలరేగింది. ఇటీవలే 'గ్లోబ్ ట్రాటర్' పేరుతో భారీ ఈవెంట్ నిర్వహించి, ఈ చిత్రానికి 'వారణాసి' అనే టైటిల్‌ను ప్రకటించారు. అయితే, ఈ టైటిల్ తమదేనంటూ ఓ చిన్న సినిమా నిర్మాత ఫిలిం ఛాంబర్‌లో ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే, సి.హెచ్. సుబ్బారెడ్డి దర్శకత్వంలో రామబ్రహ్మ హనుమ క్రియేషన్స్ పతాకంపై ఓ చిత్రం తెరకెక్కుతోంది. ఈ సినిమాకు 'వారణాసి' అనే టైటిల్‌ను తాము ముందుగానే ఫిలిం ఛాంబర్‌లో రిజిస్టర్ చేయించామని, ఇందుకు సంబంధించిన ఆధారాలు కూడా ఉన్నాయని నిర్మాత విజయ్ కె. తెలిపారు. తమ అనుమతి లేకుండా రాజమౌళి తమ టైటిల్‌ను ఎలా ప్రకటిస్తారని ఆయన ప్రశ్నిస్తూ ఛాంబర్‌లో ఫిర్యాదు చేశారు. ఛాంబర్ జారీ చేసిన రిజిస్ట్రేషన్ పత్రాన్ని కూడా వారు మీడియాకు విడుదల చేశారు.




# విశాఖలో అఖండ-2 జాజికాయ పాట విడుదల






ఇటీవల 'అఖండ 2' టైటిల్ సాంగ్‌ను విడుదల చేశారు. బాలకృష్ణ హీరోగా దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్న చిత్రమిది. సంయుక్త హీరోయిన్. ఈ సినిమా డిసెంబరు 5న విడుదల కానుంది. ఈ సందర్భంగా విశాఖలోని జగదాంబ థియేటర్‌లో అభిమానుల సమక్షంలో 'జాజికాయ' అంటూ సాగే హుషారైన గీతాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడారు. మన సత్తా ఏంటో మొన్న చూపించాం ఇంట గెలిచి.. అక్కడ రచ్చ రచ్చ చేశాం. ఆ ప్రేక్షకులు పాటను ఆదరించారు. ఇప్పుడు రెండో పాటను ఇక్కడ విడుదల చేశాం. విశాఖ వీధుల్లో నేనెన్నో సినిమాల్లో నటించా. కొవిడ్ నేపథ్యంలో ప్రేక్షకులు థియేటర్లకు వస్తారా, లేదా? అన్న సంశయంలో ఉన్నప్పుడు విడుదలైన తొలి సినిమా 'అఖండ'. అది ఘన విజయం సాధించి, మరికొన్ని చిత్రాల విడుదలకు స్ఫూర్తినిచ్చింది. 'అఖండ 2'తో త్వరలో మీ ముందుకు రాబోతున్నాం. 'జాజికాయ' ఐటెమ్ సాంగ్ కాదు. ఓ కుటుంబం వేడుకలు చేసుకునే సందర్భంలో వచ్చే గీతమిది. సంయుక్త అద్భుతంగా నటించింది. ఆమె పోషించిన పాత్ర మీ అందరినీ అలరిస్తుంది' అని అన్నారు.బోయపాటి శ్రీను మాట్లాడుతూ.. విశాఖతో మాకు అవినాభావ సంబంధం ఉంది. ముందుగా లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని, ఈ వేడుకకు వచ్చాం. కొన్ని రోజుల క్రితం.. ముంబయిలోని సిద్ధి వినాయక స్వామి ఆశీస్సులు తీసుకుని, అక్కడ టైటిల్ సాంగ్‌ను విడుదల చేశాం. ఈ చిత్రంలో ఉన్న మాస్ సాంగ్ 'జాజికాయ జాజికాయ'. సినిమాలో పుట్టినరోజు వేడుక సందర్భంగా వచ్చే పాట ఇది. బాలకృష్ణ స్టామినా తెలియాలంటే దీటుగా నటించగలిగే హీరోయిన్ కావాలి. అలాంటి నటే సంయుక్త. 'ఇలాంటి మాస్ సాంగ్‌లో నేనెప్పుడూ నటించలేదు సర్' అని చెప్పింది. నువ్వు చెయ్యగలవు అని చెప్పా.. చేసేసింది' అని పేర్కొన్నారు.




# నటనకు వీడ్కోలు..

## రిటైర్మెంట్ తేదీ ప్రకటించిన నటి తులసి!

ప్రముఖ నటి, ఎన్నో చిత్రాల్లో తల్లి పాత్రలతో మెప్పించిన తులసి తన సినీ ప్రస్థానానికి ముగింపు పలకాలని నిర్ణయించుకున్నారు. ఈ ఏడాది డిసెంబర్ 31వ తేదీతో తాను నటన నుంచి వైదొలగుతున్నట్లు సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించారు. ఈ వార్త సినీ వర్గాల్లో, అభిమానుల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.మూడున్నర నెలల వయసులోనే 'జీవన తరంగాలు' చిత్రంతో కెమెరా ముందుకు వచ్చిన తులసి, తన సుదీర్ఘ కెరీర్‌కు వీడ్కోలు చెబుతున్నట్లు తెలిపారు. తన తల్లి అలనాటి నటి సావిత్రికి స్నేహితురాలు కావడంతో, ఆ చిత్రంలో ఉయ్యాలలో పసిపాప పాత్రలో ఆమె నటించారు. ఆ తర్వాత నాలుగేళ్ల వయసు నుంచి బాలనటిగా తెలుగు, తమిళం, కన్నడ, భోజ్‌పురి భాషల్లో ఎన్నో చిత్రాలు చేశారు. కొన్ని సినిమాల్లో కథానాయికగా కూడా నటించి గుర్తింపు పొందారు.కన్నడ దర్శకుడు శివమణిని వివాహం చేసుకున్న తర్వాత కొంతకాలం నటనకు విరామం ఇచ్చారు. అనంతరం క్యారెక్టర్ ఆర్టిస్టుగా రీఎంట్రీ ఇచ్చి, తల్లిగా నటించి ప్రేక్షకుల మదిలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.


గత కొంతకాలంగా సినిమాలను తగ్గించుకున్న ఆమె, సాయిబాబాపై తనకున్న భక్తిని తరచూ చాటుకుంటున్నారు. ఈ క్రమంలోనే, డిసెంబర్ 31న సాయిబాబా దర్శనానికి వెళుతున్నానని, అదే రోజు తన నటన జీవితానికి చివరి రోజని ఆమె తన పోస్ట్‌లో పేర్కొన్నారు. దీంతో ఆమె సినీ ప్రయాణం ముగియనుంది.

# సినీ దర్శకుడు రాజమౌళిపై కేసు నమోదు



ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి వివాదంలో చిక్కుకున్నారు. హనుమంతుడిని అవమానించేలా వ్యాఖ్యలు చేశారంటూ 'రాష్ట్రీయ వానరసేన' అనే సంస్థ ఆయనపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఈ ఫిర్యాదును అందజేసింది. 'వారణాసి' సినిమా టైటిల్ లాంచింగ్ కార్యక్రమంలో రాజమౌళి చేసిన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని ఆ సంస్థ ఆరోపించింది. ఫిర్యాదులో వానరసేన సభ్యులు పలు అంశాలను ప్రస్తావించారు. "ఇటీవల సినిమాల్లో హిందూ దేవతలను కించపరిచే ధోరణి పెరిగింది. మత విశ్వాసాలను దెబ్బతీయడం చట్టవిరుద్ధం. రాజమౌళిపై కేసు నమోదు చేసి, సమగ్ర విచారణ జరపాలి" అని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో సినీ పరిశ్రమలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వానరసేన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయం బయటకు రావడంతో సోషల్ మీడియాలో విస్తృతమైన చర్చ జరుగుతోంది. కొందరు రాజమౌళి వ్యాఖ్యలను తప్పుబడుతుంటే, మరికొందరు ఆయన మాటలను అపార్థం చేసుకున్నారని సమర్థిస్తున్నారు. ఇక 'వారణాసి' చిత్రం రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతుండగా, మహేశ్ బాబు, ప్రియాంక చోప్రా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని 2027లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# భాగ్యశ్రీని పొగడ్తలతో ముంచెత్తిన రానా!



ప్రముఖ నటుడు రానా దగ్గుబాటి తాను కీలక పాత్రలో నటించిన 'కాంత' సినిమా హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేపై ప్రశంసల వర్షం కురిపించాడు. ఇటీవల భాగ్యశ్రీ తన సోషల్ మీడియా పోస్ట్‌లో రానాను నిజమైన స్నేహితుడని, తన మెంటార్ అని అభివర్ణించింది. ఈ పోస్ట్‌పై రానా స్పందిస్తూ భాగ్యశ్రీ అంకితభావాన్ని, వృత్తిపట్ల ఆమెకున్న నిజాయతీని కొనియాడాడు.ఈ విషయంపై రానా మాట్లాడుతూ "భాగ్యశ్రీ అలా చెప్పడం ఆమె మంచితనం. ఆమె చాలా సిన్సియర్. ఈ సినిమా కోసం బాంబే నుంచి వచ్చిన ఆమె, తమిళం నేర్చుకోవాలని మేము చెప్పగానే ఏకంగా ఆరు నెలల పాటు ఇక్కడే ఉండి భాష నేర్చుకుంది. ఈ రోజుల్లో ఇంతటి అంకితభావం చూడటం చాలా అరుదు. ఆమె నిజాయతీ అసాధారణం" అని పేర్కొన్నాడు. "ప్రారంభంలో మేము కొంచెం కంగారుపడ్డాం. దుల్కర్ సల్మాన్, సముద్రఖని వంటి గొప్ప నటులతో సరిపోయే కొత్త అమ్మాయి కావాలని అనుకున్నాం. కానీ ఆమె నటిస్తేనే అది సాధ్యమవుతుంది. అయితే, టెస్ట్ షూట్ ప్రారంభమైన కొద్ది రోజులకే మా 'కుమారి' పాత్రకు సరైన నటి దొరికిందని మాకు అర్థమైంది" అని రానా వివరించాడు.'కాంత' యూనిట్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ భాగ్యశ్రీ పెట్టిన పోస్ట్‌లో "మొదటి రోజు నుంచి నాకు మద్దతుగా నిలిచిన రానాకు ధన్యవాదాలు. మీరు నా ప్రయాణంలో ఒక మెంటార్. మీ మార్గదర్శకత్వం లేకపోతే నేను ఇది చేయగలిగేదాన్ని కాదు" అని పేర్కొంది. 1950ల నాటి మద్రాస్ నేపథ్యంలో సాగే ఈ పీరియాడిక్ డ్రామా థ్రిల్లర్‌ను స్పిరిట్ మీడియా, దుల్కర్ సల్మాన్ వేఫేరర్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.



# యువన్ సంగీతంలో ఇళయరాజా పాట..

## తొలిసారి కలిసి పాడిన తండ్రీకొడుకులు

భారత సినీ సంగీత ప్రపంచంలో ఓ అరుదైన ఘట్టం ఆవిష్కృతమైంది. సంగీత దిగ్గజం ఇళయరాజా తన చిన్న కుమారుడు, ప్రముఖ సంగీత దర్శకుడు యువన్ శంకర్ రాజా సంగీతంలో తొలిసారి ఓ పాట పాడారు. వీరిద్దరూ కలిసి ఆలపించిన ఈ ప్రత్యేక గీతం 'కొంబుసీవి' అనే తమిళ చిత్రంలోనిది. తండ్రీకొడుకులు ఇద్దరూ దేశంలోనే అగ్రశ్రేణి సంగీత దర్శకులు కావడంతో ఈ కలయికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.యువన్ శంకర్ రాజా స్వరపరిచిన ఈ పాట ఎంతో భావోద్వేగంగా సాగుతుందని చిత్రబృందం తెలిపింది. గీత రచయిత పా. విజయ్ రాసిన ఈ పాట "అమ్మా ఎన్ తంగక్కని, నీతానే ఎల్లామ్ ఇని" అంటూ ప్రారంభమవుతుంది. ఇళయరాజా, యువన్ ఇద్దరూ కలిసి ఆలపించిన ఈ గీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని చెబుతున్నారు. పొన్రామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో సీనియర్ నటుడు శరత్ కుమార్, కెప్టెన్ విజయకాంత్ కుమారుడు షణ్ముగ పాండియన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.స్టార్ సినిమాస్ బ్యానర్‌పై ముఖేష్ టి. చెల్లయ్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో కామెడీ, యాక్షన్‌కు సమాన ప్రాధాన్యం ఉంటుందని సమాచారం. థేని, ఉసిలంపట్టి ప్రాంతాల నేపథ్య కథతో రూపొందుతున్న ఈ సినిమాలో తర్నిక హీరోయిన్‌గా నటిస్తోంది. మునీష్కాంత్, కాళీ వెంకట్ తదితరులు ఇతర పాత్రల్లో కనిపించనున్నారు. డిసెంబర్‌లో ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

